# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






నాయకంపల్లిలో అగ్నిహోత్రిని ఆలయ శంకుస్థాపనకు ముఖ్యమంత్రిచంద్రబాబుకు ఆహ్వానం


సంపుటి:13 | సంచిక:157 | గురువారం | అక్టోబర్ 24, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




# న్యాయమా నవ్వుల పాలవ్వకే !



## ఏది సమానత్వం... ఏది అసమానవత్వం..





కృష్ణ సింధుప్రజాభూమి ప్రతినిధికల్చరల్ &క్రైం

"ముదితల్ నేర్వగా రాని విద్య కలదే ముద్దర నేర్పించినన్"ఇక్కడ ముదిత అంటే స్త్రీ. ఎక్కడితే స్త్రీలు గౌరవించబడతారో ఆ దేశం సస్యస్యామ లంగ వుంటుంది. అందుకే ఒక కవి స్త్రీ గురించి ఇలా రాసాడు "బ్రతుకు ముల్లబాటలోన్ జతగాస్నే హితురాలవయ్తువి....కన్నీళ్ళు తుడిచే వేళ తోడబుట్టిన చెల్లెవైతివి....వెనక ముందు రాలినప్పుడు వెన్నుతట్టిన భార్యవైతివి....పురిటి నొప్పుల బాధ తెలియని పురుష జాతికి తల్లివైతివి."....అని అన్నారు. కష్టంలో ముందుండి.... సుఖంలో క్రిందుండి... విజయంలో వెనకుండి ....ఎల్లప్పుడు పక్కనుండేదే స్త్రీ. స్త్రీని పూర్వ కాలంలో అబల అనగా బలం లేనిది అనేవారు. పూర్వం స్త్రీలు ఇంటి పట్టున ఉండి ఇంటి పనులు చేసుకొనేవారు. వివాహితలు ఇంటిని చక్కదిద్దుకుంటూ భర్త, పిల్లల యొక్క బాగోగులు చూసుకొనేవారు. ఆ విధంగా గృహిణి పాత్ర నూరు శాతం వహించేది. యుద్ధానికి వెళ్ళే పురుషులను ఆశీర్వదించేవారు. కాని నేడు స్త్రీలు బయటకు వచ్చి పురుషులతో పోటీగా చదువుతూ, ఉద్యోగాలు చేస్తూ, పురుషులకే పరిమితమైన విజయాల్ని సైతం దక్కించుకుంటున్నారు, పూర్తి ఆర్థిక స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. ఆధునిక కాలంలో ఆడది అబల కాదు 'సబల' అనగా పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలదు అని నిరూపించుకుంటున్నారు.కానీ నేటి కళారంగం లో సభల కాదు అబల లాగే పరిస్థితి ఉంది.ఓ చిన్న పొరపాటు జీవితాన్నే చిన్నా భిన్నం అవుతుందని అనుకోలేదు. నకిలీ అకౌంట్ నిర్వహిస్తూ నాటకాలు చేస్తూ ఆ నాటకాలు కప్పి పుచ్చు కోవడానికి డైరెక్షన్ అక్కడ ఇస్తే కథ ఇక్కడ మొదలై కుమ్ములాటలకు సిద్ధమైతే ఇంకేమి న్యాయం దక్కుతుందో ఆలోచన చెయాలి. నేటి స్త్రీ ఉద్యోగాల వల్ల ఎంతో ఒత్తిడి ఎదుర్కొంటోంది. అయితే స్త్రీ సాధికారత వల్ల గృహిణి పాత్ర మాత్రం కాస్త తక్కువైందని, పిల్లలకు తల్లి శిక్షణ కొరవడిందని, స్త్రీ ఆర్థిక స్వేచ్ఛ దుర్వినియోగం వల్ల కుటుంబ వ్యవస్థ కాస్త బలహీన పడింది అని చెప్పవచ్చు."యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అన్నారు పెద్దలు. ఆడవాళ్ళకు గౌరవం ఉన్నచోట దేవతలు విహరిస్తారు అని దీని అర్థం.వేద కాలం నాడు మహిళకే అగ్రస్థానం. ఇంటి పెత్తనం ఆమెది. అన్ని విషయాలలో ఆమె మాటే వేదం. ఆనాడు పురుషులతో సమంగా చదువుకున్న వారూ ఉన్నారు. శాస్త్ర విషయాలు వాదించి నెగ్గినవారూ ఉన్నారు.మధ్యలో కొన్ని మూఢ నమ్మకాలు, చాదస్తాలు వారి స్థానాన్ని కిందికి దించాయి. ఆడవారికి చదువుకోవడం తగదన్నారు. ఇంకా ఎన్నో నిర్బంధాలు. ఈ విధంగా సంకెళ్ళలో చిక్కుకున్న అతివ అబల అన్నారు. ఆడవాళ్ళు అంటే ఇంట్లో వంట చేయడం వరకే అని హద్దులు గీచారు. దీని ఫలితంగా ఆడవాళ్ళు వంటింటికే పరిమితమైయ్యారు. అనేకమైన దురాచారాలకు బలిపశువులయ్యారు. కొన్నాళ్ళు కన్యాశుల్కం సమస్య పీడించింది.

మిగతా 2లో

-ఏది స్వేచ్ఛ... ఎక్కడుంది .. ఎవరిస్తున్నారు స్వేచ్ఛ
-ఏది గౌరవం ..ఏది అగౌరవం..
-ఏది నేరం...ఏది ఘోరం...ఎందుకింత అఘోరం
-ఏది రక్షణ... ఎక్కడుంది ఆడదానికి రక్షణ...
-ఏది చట్టం.. ఎక్కడుంది ఆడదానికి చట్టం...
-ఏది న్యాయం... ఎక్కడుంది ఆడదానికి న్యాయం..
-కాదంబరి కథ ఏమి చెబుతోంది...
-కౌతా కథ కు కారకులెవరు..
-డైరెక్టర్ హైదరాబాద్, కథ నటీనటులు బెజవాడ
-నాడు ధనలక్ష్మి , నేడు సహన రేపేవరిదో

# ఎవరికోసం.. ఎందుకింత మోసం..

-మనిషి మరణించినా లావాదేవీలు జరుగుతాయా..
-ఆ ట్రస్ట్ కు ప్రత్యేక అధికారాలున్నాయా ..
-ఓహో ఆయనొక మహిళాభ్యుదయుడు కాబోలు..
-ఈయనొక ఆదర్శ పురుషుడు..
-ఈ ఆదర్శం లో అంతరార్థమేమిటో
-వీరి ఆదర్శానికి ఆకర్షితులయ్యిందెవరు .. ఆహుతులయ్యిందెవరు..
-హైదరాబాద్ లో ఆరు లక్షలిచ్చి అన్యాయమయిందెవరు
-గానం ముసుగులో చేసిన గాయాలెన్ని..
-సినిమాతో చేసిన చిత్రాలెన్నో...
-అక్క దిద్దిన కాపురం అభాసుపాలు అయిందా లేదా...
-మరణం లో మర్మాలెన్నెన్నో ..
-ఒక మరణం ఇంకొకరికి వరమైనదా ..
-ఆ అక్కకు అన్నీ ఆధారాలు తెలుసా...
-ఆ అక్కను విచారిస్తే అంతా సమసి పోతుందా...
-ఈ ఆదర్శ పురుషుల ఆదర్శాలు చూడతరమా...


పూర్తి వివరాలు వచ్చే సంచికలో



## 25న తీరం దాటనున్న 'దానా' తుఫాన్..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఐఎండి సూచనల ప్రకారం తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దానా' తుఫాన్ గడిచిన 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో వాయువ్య దిశగా కదులు తుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాధ్ వెల్లడించారు. ఇది వాయువ్య దిశగా కదులుతూ రేపు తెల్లవారుజామునకు వాయువ్య బంగాళాఖాతంలో తీవ్రతుపానుగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. ఆ తర్వాత అక్టోబర్ 24 అర్ధరాత్రి నుంచి అక్టోబర్ 25 తెల్లవారు జాము లోపు ధమ్రా (ఒడిశా) సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందన్నారు.కాబట్టి సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీవ్రతుపాను ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

మిగతా 2లో



# 17 మందితో ఆలయ పాలక మండళ్లు

-శారద పీఠానికి భూముల కేటాయింపు రద్దు
-రివర్స్ టెండరింగ్ ప్రివ్యూ కమిటీ రద్దు
-17 మందితో ఆలయ పాలక మండళ్లు
సూపర్ సిక్స్ పథకాలు, ఇసుక విధానంపైనా మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష
-13 అంశాలపై చర్చించిన కేబినెట్ బృందం
-ఏడాదికి మూడు సిలిండర్లతో భారమే
-అయిదేండ్లకు ప్రభుత్వంపై ₹13,423 కోట్ల అదనపు బారం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. మొత్తం 13 అంశాలపై ప్రధాన ఎజెండాగా కేబినెట్ భేటీలో చర్చించారు. దీపావళి కానుకగా దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడానికి మంత్రి మండలి ఆమోదించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర ₹876. కాగా, కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు ₹25 సబ్సిడీ ఇస్తోంది. దీంతో ప్రస్తుతం ప్రతి సిండర్ ₹851గా ఉంది.

మిగతా 2లో



## ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా అనురాధ నియామకం

2

## జగన్ వైఖరి వల్ల తమకే కాదు.. ప్రజానీకానికి మోసం జరుగుతోంది : వాసిరెడ్డి పద్మ



## ప్రపంచ శాంతి, స్థిరత్వానికి భారత్-చైనా సంబంధాలు కీలకం: ప్రధాని మోదీ



2



## ప్రభుత్వం ప్రజలకు తోడుగా ఉండి భరోసా ఇవ్వాలి

బద్వేలులో వైయస్ జగన్

2

## సహానా కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ పరామర్శ

ప్రజాభూమి

## నారా లోకేష్ అమెరికా పర్యటన..

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అయిదేళ్లపాటు పడకేసిన పారిశ్రామికరంగాన్ని తిరిగి గాడిలో పెట్టి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈనెల 25వ తేదీనుంచి వారం రోజులపాటు అమెరికాలో పర్యటించనున్నారు. పెట్టుబడుల ఆకర్షణ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించి రాష్ట్రంలోని కోట్లాదిమంది యువత ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ఈ పర్యటన ముఖ్యోద్దేశం.ఇందులో భాగంగా ఈనెల 29 న లాస్ వేగాస్ లోని సీజర్స్ ప్యాలెస్ లో ఐటి సర్వ్ అలయెన్స్ సంస్థ "సినర్జీ" పేరుతో నిర్వహించే కీలకమైన వార్షిక సమావేశానికి మంత్రి లోకేష్ విశిష్ట అతిధిగా హాజరుకానున్నారు. ఈ సమావేశానికి IT సేవల పరిశ్రమ నుండి 3వేల చిన్న & మధ్య తరహా పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. ఎపి ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల మంత్రిగా పాలనలో సాంకేతికను జోడించి డిజిటల్ విధానాలను అమలు చేస్తున్న మంత్రి లోకేష్ ను విశిష్ట అతిధిగా ఆహ్వానిస్తున్నట్లు సినర్జీ తెలిపింది.

# న్యాయమా నవ్వుల పాలవ్వకే

మొదటిపేజీ తరువాయి

వరకట్నం యిబ్బంది పెట్టింది. అయితే క్రమంగా మళ్ళీ ఆడవాళ్ళు అన్నిట్లో రాణిస్తున్నారు. ఆంక్షల సంకెళ్ళు తెంచుకొని అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు.కానీ ఈ సాగె పయనం లో నయవంచకుల చేతిలో నలిగి పోక తప్పడం లేదు.నటి కాదంబరి జైత్వాని కేసు చూస్తే మహిళా లోకం సిగ్గు తో తలదించుకునేలా ఉంది.ప్రభుత్వమే ఇంతటి పాపానికి ఒడిగడితే ప్రజల్లో ఇంకేమి నమ్మకం ఉంటుందో ఆలోచన చేయాలి.దేశానికి ప్రధానమంత్రులయ్యారు, అవుతు న్నారు. దేశాధ్యక్షులవుతున్నారు. అంతరిక్షానికి వెళ్తున్నారు. ఒకప్పుడు కేవలం మగవాళ్ళే చేయదగ్గ పనులన్నింటినీ ఈనాడు ఆడవాళ్ళు చేస్తున్నారు. ఎన్నో రంగాలలో ఆడవాళ్ళు మరింత ముందుకు సాగుతున్నారు. ఈ ప్రగతిని చూసే ఒక సినిమా కవి - " లేచింది మహిళా లోకం - నిద్ర చేచింది మహిళా లోకం - దద్దరిల్లింది పురుష ప్రపంచం" అన్నాడు. అంతకు ముందే ఇంకో పాత కవి "ముదితల్ నేర్వగరాని విద్య కలదే? ముద్దార నేర్పించినన్" అన్నాడు.అటువంటి మహిళలను అంతా మెచ్చుకోవలసిందే, ఆచరించవలసినదే. అటువంటి మెచ్చుకోతగ్గ మహిళలు ఎంతో మంది ఉన్నా ఏమి ఉపయోగం అన్న ఆవేదన కలుగుతోంది.అలనాటి మహిళల చరిత్రలు మరింతమందికి మరింత ప్రేరణ కలిగిస్తాయి అనుటలో సందేహం లేదు.ముఖ్యంగా మహిళలు మరింత ఉత్తేజాన్ని పొందాలి. అప్పుడే తల్లి ఋణం తీర్చుకున్న తృప్తి కలుగుతుంది. కానీ కళారంగం లో చోటు చేసుకున్న పరిస్థితి చూస్తే తృప్తి కంటే అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తుంది.ఆడవాళ్ళు చదువుకుంటే ఎన్ని అద్భుతాలు చేయవచ్చు.! మగవాడి చదువు అతనికే పరిమితం కానీ ఆడవాళ్ళ చదువు ఇంటింటి వెలుగు! ఆ వెలుగుకే మసక బారెలా చేస్తుంటే...రాయలసీమ లో జరిగిన అకృత్యాలు, గుంటూరు ఘటన బాపట్ల సంఘటన లు చూస్తే సమాజం ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితి.తెలుగు సాహిత్యంలో రెండు ఉద్యమాలు వ్యాప్తిచెందాయి. అందులో ఒకటి స్త్రీవాద ఉద్యమం లేదా స్త్రీవాదం. స్త్రీవాద ఉద్యమం సాహిత్యానికి పరిమితమై స్త్రీలకు సామాజిక పరమైన న్యాయం కోసం మొదలయ్యాయి. భారతదేశ జనాభాలో సగంమంది స్త్రీలున్నా సాంఘికంగా స్త్రీ సమాజంలో మోసగింపబడుతోంది. కేవలం ఒక పనిముట్టుగా చూడబడుతుంది. వారికి ఆర్థిక స్వేచ్ఛ ఉండటం లేదు. మత గ్రంథాలలోను, సాహిత్యంలో కూడా స్త్రీ నీచంగా చిత్రించబడింది. వ్యాపార ప్రకటనలలో, సినిమాలలో స్త్రీని ఒక ఆటబొమ్మగా సెక్స్ సింబల్ గా మాత్రమే చూపిస్తున్నారు. అన్ని చోట్లా పురుషాధిక్యత తాండవిస్తోంది. కాబట్టి స్త్రీకి సాంఘిక న్యాయం చేకూరాలని స్త్రీవాదం బయలుదేరింది.కానీ అది ప్రకటన లకే పరిమితం అయ్యింది.కామాతురాణాం నబయం నలజ్జ అన్నారు పెద్దలు.కామంతో కళ్ళుమూసుకు పోయిన వాడికి సిగ్గు సరం లేదని అర్థం. అలాంటి కామాంధులు పైకి చెల్లి అంటూ లోన చెలి గా చూస్తూ చిల్లర చేష్టలు చేసి ఎంతో మంది ని ముంచి చివరికి మునిగిపోయిన ఉదంతాలు ఉన్నా ఇంకా మారలేదు ఈ లోకం.పోలీసు రికార్డుల ప్రకారం భారత దేశంలో అధిక నేర సంఘటనలు మహిళల మీద జరుగుతున్నట్లుగా చూపుతున్నాయి. జాతీయ నేర నమోదు బ్యూరో 1998లో 2010నాటికి జనాభా వృద్ధి శాతం కంటే మహిళల మీద జరిగే నేరాల శాతం ఎక్కువగా ఉంటుందని నివేదించింది. ముందు అత్యాచారం, వేధింపుల కేసులలో సామాజిక నిందల కారణంగా చాలా కేసులు పోలిసులవద్ద నమోదయ్యేవి కావు.ఇప్పుడు కొంత మంది పోలీసుల తీరు వల్ల కేసుల నమోదు కాకుండా గోడ కుర్చీలతో సరిపెడుతున్నారు. అధికారిక గణాంకాలు మహిళల మీద జరుగుతున్న నేరాల నమోదులో నాటకీయ పెరుగుదల చూపిస్తున్నాయి.అధికారం డబ్బు వీటి ముందర కేసులలో నాటకీయ పరిణామాలు బోలెడు జరుగుతున్నాయి.1990 నమోదైన మొత్తం మహిళా కేసులలో సగానికి పైగా పని ప్రదేశాలలో బాధలు, వేధింపులకు సంబంధించినవే ఉన్నాయి. పురుషుడు స్త్రీని లైంగికంగా వేధించే లేదా బాధించే ప్రక్రియకు మరో పేరు ఈవ్ టీజింగ్. చాలామంది ఉద్యమకారులు మహిళలమీద పెరుగుతున్న లైంగిక వేధింపులకు కారణం "పాశ్చాత్య సంస్కృతి" ప్రభావమని ఆరోపిస్తున్నారు.సంస్కృతి తప్పుదొవ పట్టిస్తే అనాధిగా అత్యాచారాలు జరిగాయి గా. 1987లో ది ఇండిసేంట్ రిప్రజెంటేషన్ అఫ్ వుమెన్ చట్టం అమలయ్యింది. ఇది ప్రకటనల లేదా ప్రచురణలు, రచనలు, చిత్రలేఖనాలు, బొమ్మలు లేదా ఏ ఇతర పద్ధతులలోనైన మహిళల అసభ్య చిత్రీకరణను నిషేధించడానికి.1997లో మైలురాయి తీర్పుగా భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం, పని ప్రదేశాలలో మహిళల లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా గట్టి చర్య తీసుకుంది. వేధింపుల నివారణకు, పరిహారానికీ వివరణాత్మక మార్గదర్శకాలను కోర్టు సూచించింది. మహిళల జాతీయ కమిషన్ ఈమార్గదర్శకాలను విస్తరింపజేసి ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిగా మార్చింది.కానీ ఎన్ని చేసిన మానవ మృగాళ్ల నుంచి తప్పించుకునే అవకాశాలు లేవని చెప్పాల్సిందే. నిన్న కడపలో జరిగిన ఉదంతం మొన్న గోళ్లపూడి లో జరిగిన ఘోర సంఘటన.. అమోన్న కొతాలో జరిగిన దాడి.ఇలా చెప్పుకుంటు పోతే పేజీలు సరిపోవేమో అన్న అనుమానం ఆవేదన వ్యక్తమవుతోంది.ఇక స్త్రీ జీవితం మగవాడి దురహంకారానికి గురికాక తప్పదని స్పష్టమవుతోంది.

# 17 మందితో ఆలయ పాలక మండళ్లు

మొదటిపేజీ తరువాయి

ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీతో ప్రభుత్వంపై ₹2,684 కోట్ల అదనపు భారం పడనుంది. ఐదేళ్లకు కలిపి ₹13,423 కోట్ల అదనపు భారం అవుతుంది. దీని అమలుకు పూర్తి స్థాయిలో కేబినెట్‌లో ఏపీ మంత్రి మండలి ఓకే చేసింది.

విశాఖలో శారద పీఠానికి గత ప్రభుత్వం కేటాయించిన భూములను రద్దు చేసే అంశంపై కేబినెట్‌లో చర్చించారు. ఈ భూముల కేటాయింపు రద్దుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం రిటైర్డ్ జడ్జితో వందకోట్లు పైబడి జ్యాడిషియల్ రివ్యూ ప్రివ్యూ కమిటీ ఏర్పాటు చేసింది. తర్వాత రివర్స్ టెండరింగ్‌కు వెళ్లింది. కూటమి ప్రభుత్వం ఈ అంశంపై సమీక్షించి జ్యూడీషియల్ ప్రీవ్యూ కమిటీని రద్దుకు అంగీకరించింది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందు ప్రతిపాదన వచ్చింది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుంచి 17మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించింది.

దేవాలయ పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించాలని, దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యులను నియమించటానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్‌లో ఉచిత ఇసుక పాలసీ అమలుపై చర్చ జరిగింది. గత కేబినెట్‌లో ఇసుక విషయంలో సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిస్థితిలో మార్పు రావాలని.. ఎక్కడ ఇసుక దొరకడం లేదు.. రేటు ఎక్కువ అనే మాట వినపడకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇసుక పాలసీ లక్ష్యం నెరవేరి తీరాలని గత కేబినెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘాటుగా చెప్పారు. సూపర్ 6 పథకాలు అమలుకు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది.. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు ఏ విధంగా లఅమలు అవుతున్నాయి. డ్రోన్ సమ్మిట్ అంశంతోపాటు పలు కీలకాంశాలపై కేబినెట్‌లో చర్చ జరిగింది.

# సహానా కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు:

వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ గుంటూరు జీజీహెచ్‌లో సహానా కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. వైయస్ జగన్ జీజీహెచ్‌కు వస్తున్న నేపథ్యంలో వైయస్ఆర్‌సీపీ అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. వైయస్ జగన్ గుంటూరులో హెలికాప్టర్ దిగి ఆసుపత్రికి వెళ్తున్న మార్గంలో అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో ఆసుపత్రి వైయస్ జగన్ పరామర్శలకు కాస్త ఆలస్యమవుతోంది. అయినప్పటికీ వైయస్ జగన్.. అందరినీ పలకరిస్తూ, అభివాదం చేస్తూ ముందుకు సాగారు.రాష్ట్రంలో మహిళల భద్రతలను కూటమి నేతలు ప్రశ్నార్థకంగా మార్చేశారని అన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. అన్ని వర్గాల మహిళలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ప్రతీ బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేయనున్నట్టు వైఎస్ జగన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బాధితు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని హితవు పలికారు.అనంతరం ఆసుపత్రి వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. వైయస్ఆర్‌సీపీ తరఫున బాధిత కుటుంబాలను ఆదుకుంటాం. ప్రతీ బాధిత ఆరు కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ప్రభుత్వం స్పందించి ప్రతీ కుటుంబాన్ని ఆదుకోవాలి. రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు భద్రత లేదు. దీనిపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.ప్రతిపక్షంలో ఉన్న మేమే బాధిత కుటుంబాలను ఆదుకుంటున్నాం. ప్రభుత్వంలో ఉన్న మీరు ఏం చేస్తారో.. ఎంత సాయం అందిస్తారో చూస్తాం. దళితులంతా నా వాళ్లే.. వారికి అండగా ఉంటాను. పేదల పక్షాన ఎంత దూరమైనా పోరాడతాను. వచ్చేది మన ప్రభుత్వమే. నిందితులను వెంటాడి జైల్లో పెడతాం. మన ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలులో బిజీగా ఉన్న పోలీసులు, పట్టించుకోక పోవడంతో, సురేష్, ఆ పాపను దారుణంగా చంపాడు.

నేను అడుగుతున్నాను. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నర నెలల్లోనే.. ఏకంగా 77 మంది మహిళలు, పిల్లల మీద ఈ మాదిరిగా దారుణమైన అత్యాచారాలు. ఏడుగురు హత్యకు గురి కాగా, 5గురు ఆత్మహత్య చేసుకున్నారు.

ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ వారు ఏ తప్పు చేసినా, మీరు చేయండి. మేము వెనకుసుకొస్తాం. మీకేమీ జగరనివ్వం. అని చెప్పి, మేము సపోర్ట్ చేస్తామని చెప్పి, చంద్రబాబుగారు దగ్గరుండి చంద్రబాబుగారు ప్రోత్సహిస్తున్న పరిస్థితి. ఈ మాదిరిగా జరుగుతూ, జరుగుతూ, శాంతి భద్రతలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో, ఒకసారి గమనించండి. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒక దిశ యాప్ తీసుకొచ్చి 1.56 కోట్ల మంది అక్కచెల్లెమ్మల ఫోన్లలో ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాం. ఆపదలో ఉన్న ఏ అక్కచెల్లెమ్మ అయినా, ఎస్ఓఎస్ బటన్ నొక్కితే, లేదా 5సార్లు ఫోన్ ఊపితే చాలు, వెంటనే ఆ అక్కచెల్లెమ్మకు పోలీసుల నుంచి ఫోన్ వచ్చేది. ఒకవేళ ఆ అక్కచెల్లెమ్మ ఫోన్ ఎత్తకపోతే, 5, 10 నిమిషాల్లో పోలీసులు వచ్చేవారు. ఆ అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలబడే వారు. ఆ విధంగా దాదాపు 31,607 మంది బాలికలు, మహిళలను దిశ యాప్ ద్వారా కాపాడడం జరిగింది. గతంలో ఏనాడూ లేని విధంగా, 18 దిశ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టుల, 12 మహిళా కోర్టులు, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలు.. పోలీసులకు దీనికోసమే కేటాయించడం జరిగింది. దీని కోసం 18 దిశ క్రైమ్ మేనేజ్‌మెంట్ వాహనాలను కూడా క్రైమ్‌ను ఛేదించడం కోసం ఏర్పాటు చేశాం.

దిశ యాప్ అంత చక్కగా పని చేస్తున్న పరిస్థితుల్లో.. ఏకంగా అత్యుత్తమ పోలీసింగ్‌లో జాతీయ స్థాయిలో దిశ యాప్‌కు 19 అవార్డులు వచ్చాయి. అంటే 19 జాతీయ అవార్డులు దిశయాప్‌కు కేంద్రం ఇవ్వడం జరిగింది.

## 25న తీరం దాటనున్న 'దానా' తుఫాన్..!

మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని తీర ప్రాంతం వెంబడి రేపు రాత్రి వరకు గంటకు 80-100కిమీ వేగంతో, అలాగే రేపు రాత్రి నుంచి 100-110కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

భారీ వృక్షాలు, చెట్లు దగ్గర / కింద నిలబడ వద్దు, కూర్చో వద్దు, ఎండిపోయిన చెట్లు / విరిగిన కొమ్మలను తొలగించండి. కింద ఉండకండి.అన్నారు. వేలాడుతూ,ఊగుతూ ఉండే రేకు/మెటల్(ఇనుప) షీట్లతో నిర్మించిన షెడ్లకు దూరంగా ఉండాలని, పాత భవనాలు, శిథిలావస్థలోని ఇళ్లలో ఉండవద్దన్నారు. రెంట్/ టెలిఫోన్ స్థంభాలకు, లైన్లకు హోర్డింగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. మీరు ప్రయాణంలో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతానికి వెళ్ళండి. ఇవాళ, రేపు సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూర్మనాథ్ సూచించారు.

**మూడు రోజులు రైళ్లు బంద్**

దానా తుపాను హెచ్చరికల నేపథ్యంలో 23, 24, 25వ తేదీల్లో తూర్పు కోస్తా రైల్వే పరిధిలో పలు రైళ్లను రద్దు చేశారు. వాటిలో దూర ప్రాంత సర్వీసులు సహా దగ్గర సర్వీసులూ ఉన్నాయి. గురువారం అత్యధికంగా 37 సర్వీసులు రద్దయ్యాయి. రద్దయిన రైళ్లలో ఎక్కువగా హౌరా, భువనేశ్వర్, ఖరగ్‌పూర్, పూరీ తదితర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే రైళ్లు ఉన్నాయి. విశాఖ – భువనేశ్వర్ మధ్య రాకపోకలు సాగించే వందే భారత్ రైలును 24న రద్దు చేశారు.

3 ఉచిత గ్యాస్ సిలిండర్లు సూపర్ సిక్స్ లో భాగంగా తొలిఅడుగు. మహిళాసాధికారత లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు దీపావళి రోజున ప్రారంభిస్తాం అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో అర్హత ఉన్న మహిళలకు మూడు గ్యాస్ కంపెనీల ద్వారా అందిస్తున్నాం. అక్టోబర్ 31న డెలివరీ జరిగేలా చూడాలని సీఎం చెప్పారు. 894.92 రూపాయలు డిబిటిపి ద్వారా ఏర్పాటు చేస్తున్నం. వచ్చే సంవత్సరం నుంచి బ్లాక్ పీరియడ్ విధానం ఉంటుంది.

# ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా అనురాధ నియామకం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి అనురాధను ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అనురాధ గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.

గత వైసీపీ ప్రభుత్వం గౌతమ్ సవాంగ్‌ను ఏపీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో సవాంగ్ తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా అనంతరం ఈ పదవి ఖాళీగానే ఉంది. తాజాగా అనురాధను ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జగన్ వైఖరి వల్ల తమకే కాదు... ప్రజానీకానికి మోసం జరుగుతోంది : వాసిరెడ్డి పద్మ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవికి వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆమె పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపించారు. వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఖరి వల్ల పార్టీ నేతలకే కాకుండా, రాష్ట్ర ప్రజానీకానికి కూడా మోసం, అన్యాయం జరుగుతోందని ఆ పార్టీ మహిళా నేత వాసిరెడ్డి పద్మ ఆరోపించారు. రాష్ట్ర మహిళా కమిషన్‌తో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆమె బుధవారం రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడారు. పార్టీలో తనతో పాటు చాలామందికి కొంతకాలంగా తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఇది తమకే కాకుండా రాష్ట్ర ప్రజానీకానికి జరుగుతున్న మోసం, అన్యాయమన్నారు. దీన్ని జగన్మోహన్ రెడ్డి ఎంతవరకైనా తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ చేస్తున్న మోసాన్ని వ్యతిరేకించడానికే తాను పార్టీ వీడుతున్నట్లు తెలిపారు.

తాను మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో తనవంతు సాయం చేశానన్న ఆమె.. జగన్ పరిపాలన కాలంలో రాష్ట్ర మహిళలకు స్వర్ణయుగం అనుకుంటే అది చాలా పొరపాటు అని అన్నారు. ఆయన హయాంలో కూడా మహిళల పట్ల ఎన్నో వికృత సంఘటనలు జరిగాయని తెలిపారు.

అప్పుడు సీఎంగానీ, హోంమంత్రిగానీ ఎందుకు బాధిత కుటుంబాలను పరామర్శించలేదని వాసిరెడ్డి పద్మ ప్రశ్నించారు. ఇప్పుడు రాజకీయాలు చేయడానికి మహిళలను అడ్డుపెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె అన్నారు. జగన్‌ను 11 స్థానాలకు పరిమితం చేసిన కోట్లాది మంది రాష్ట్ర ప్రజలు ఏ అభిప్రాయంతో ఉన్నారో.. ఇవాళ తాను అదే అభిప్రాయానికి వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

తాను ఏకాకిని కాదని, తన వెంట చాలామంది ఉన్నారని ఆమె తెలిపారు. జగన్‌పై తాను ఒంటరి పోరాటం చేయడంలేదని, సామూహిక పోరాటం చేయబోతున్నానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ వ్యవస్థ బాగానే పని చేస్తోందన్నారు. అయితే, అసలు నేరాలు జరగకుండా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీసుకోరావాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనికోసం సామాజికంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని వాసిరెడ్డి పద్మ పిలుపునిచ్చారు.తనను పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంచాలని కుట్ర జరిగిందన్నారు. తనకు జరిగిన తీవ్ర అన్యాయంపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు. కానీ తాను రాజకీయాలకు దూరంగా ఉండబోనని స్పష్టం చేశారు. ప్రజలవైపే తన అడుగులు అని తెలిపారు.

## ప్రభుత్వం ప్రజలకు తోడుగా ఉండి భరోసా ఇవ్వాలి

### బద్వేలులో వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,బద్వేల్:

కడప జిల్లా బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో దారుణహత్యకు గురైన దస్తగిరమ్మ కుటంబాన్ని పరామర్శించిన అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ బద్వేలు ఘటన శనివారంనాడు జరిగితే ప్రభుత్వంలో ఎవ్వరూ స్పందించ లేదు. కనీసం పట్టించుకోలేదు. ఇవాళ జగన్ ఇక్కడకు వస్తున్నాడని తెలిసిన తర్వాత మాత్రమే కాసేపటి కిందటే వీళ్లకు సహాయం అందింది. రాష్ట్రంలో దారుణమైన అఘాయిత్యాలు, అన్యాయాలు జరుగుతున్నాయి. మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ లేని అధ్వాన్న పరిస్థితుల్లో చంద్రబాబు పాలన ఉంది. చంద్రబాబుకు ఒక్కటే చెబుతున్నాను. ఘటన జరిగిన వెంటనే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. తమ పార్టీ వారు ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే మాట పక్కనపెట్టి ప్రజలకు తోడుగా ఉంటూ వారికి భరోసా ఇచ్చే కార్యక్రమాలు చేయమని చంద్రబాబుకు చెబుతున్నాను. బద్వేలు జడ్పీ స్కూల్‌లో టాపర్‌గా నిలబడిన పాప పరిస్థితి ఇంత దారుణంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి ఘటనలపై ఇప్పటికైనా మేల్కొనాలని, రాక్షస పాలనకు అంతం పలకాలని చంద్రబాబును హెచ్చరిస్తున్నాను. ఇదే మాదిరిగా చంద్రబాబు పాలన కొనసాగిస్తే ప్రజల్లో తీవ్రమైన తిరుగుబాటు రావడం ఖాయమని వైయస్ జగన్ అన్నారు.

## ప్రపంచ శాంతి, స్థిరత్వానికి భారత్-చైనా సంబంధాలు కీలకం: ప్రధాని

రష్యా:రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. 5 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువు రు నేతలు చర్చించారు. 'భారత్-చైనా సంబంధాలు రెండు దేశాల ప్రజలకే కాకుండా ప్రపంచ శాంతికి, స్థిరత్వానికి ముఖ్యమని నమ్ముతున్నట్లు' ప్రధాని మోదీ తెలిపారు. పరస్పర విశ్వాసం, గౌరవం ఇరు దేశాల సంబంధాలకు ప్రతీకగా నిలవాలని ఆయన చెప్పారు. సరిహద్దులో నాలుగేళ్లుగా ఉన్న సమస్యలపై ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. 'భారత్-చైనాల మధ్య నెలకొన్న విభేదాలు, విరోధాలు సమసిపోవడానికి ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం పెంపొందాలని' చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారుమోదీ- జిన్‌పింగ్ మధ్య జరిగిన ఈ సమావేశంలో ఇరు దేశాల అత్యున్నతస్థాయి అధికారులు కూడా పాల్గొన్నారు. వాస్తవా ధీన రేఖ వెంబడి నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ, కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మోదీ-జిన్‌పింగ్ భేటీకి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 నవంబర్‌లో ఇండోనేషియాలో జరిగిన జీ20 సమావే శంలో పాల్గొన్న మోదీ, జిన్‌పింగ్‌లు - ఓ విందులో కలిసి మాట్లాడారు. ఐదేళ్ల తరు వాత మళ్లీ ఈ ఇరువురు నేతలు రష్యాలో భేటీ అయ్యారు.

ప్రజాభూమి
ఏలూరు

## ఏకలవ్య పాఠశాలను సందర్శించనున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ ఏకలవ్య పాఠశాలను సందర్శించనున్నారు. ఈ మేరకు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. మండలంలోని విప్పులపాడు వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులతో కలిసి ఈనెల 24వ తేదీ గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సందర్శిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు.

## మిషనరీ సేవా సంస్థల కు ప్రోత్సాహం

### డబ్ల్యూ వి జె సి ఇండియా డైరెక్టర్ కె మైకేల్ బాబు శ్యామ్ బెంగాల్

ప్రజా భూమి, దెందులూరు



ఆధ్యాత్మిక అభివృద్ధికి మిషనరీ సేవా సంస్థలు ప్రోత్సహించడం తద్వారా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు కొనసాగేలా ప్రణాళికలు రూపొందించి విష్ చేస్తున్నామనిడబ్ల్యూ వి జె సి ఇండియా డైరెక్టర్ కె మైకేల్ బాబు అన్నారు. దుబాయి అబుదాబి చార్జా దేశాల్లో 34 మంది డబ్ల్యు విజేసి బృందం పర్యటించి స్వదేశానికి తిరిగి వచ్చారు. గతంలో శ్రీలంక మలేషియా సింగపూర్ కంబోడియా థాయిలాండ్ దేశాల్లో పర్యటించి అక్కడున్న క్రైస్తవ సంఘాలను దర్శించి మిషనరీలను వారి సేవలను సమీక్షించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక అభివృద్ధి సువార్త ప్రకటన ప్రతి ఒక్కరు దేవుని యెడల భయభక్తులు పెంపొందించేందుకు ఈ బృందం అంకితభావంతో కృషి చేస్తుందని డైరెక్టర్ కె మైకేల్ బాబు అన్నారు.

## ప్రపంచ శాంతి - ఐక్యరాజ్యసమితి పాత్ర

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు అక్టోబర్ 24 ఐక్యరాజ్య సమితి అవిర్భావ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు "ప్రపంచ శాంతి –ఐక్యరాజ్య సమితి పాత్ర " అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలునిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం పదిలం సాత్విక, ద్వితీయ స్థానం దోరేపల్లి హేమ నందిని, తృతీయ స్థానం బొల్లవరపు సంధ్య, వక్తృత్వ పోటీలో ప్రథమస్థానం యర్రావుల శ్రావణి, ద్వితీయ స్థానం కరిబెండి శాంతికుమారి తృతీయ స్థానం రాఘవరాజు అక్షయ గంగభవాని సాధించారు. పోటీలను స్కౌట్ మాస్టర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాతూరి ప్రసాద్, ప్రియాంక నిర్వహించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొడ్డు రాములు , ఉపాధ్యాయులు సతీష్ కుమార్, పల్లాలు,మురళీ, బాలాచలం, రమేష్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## గుండెపోటుతో సిపిఎం సీనియర్ నాయకుడు పునెం సత్యనారాయణ మృతి



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గిరిజనేతర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తూ, ఏజెన్సీ ప్రజల గుండె చప్పుడు గా మారిన సిపిఎం సీనియర్ నాయకుడు పూనెం సత్యనారాయణ (54) బుధవారం గుండె పోటుతో మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పూనెం సత్యనారాయణ ఉదయం పొలానికి వెళ్లారనీ, అక్కడ మధ్యాహ్నం సమయంలో ఆయన కళ్లు తిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు ముందుగా రేఖపల్లి పీహెచ్సి కి తీసుకువెళ్ళి, అక్కడి నుంచి కొతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందారని, గుండె పోటుతో మృతి ఉండవచ్చునని వైద్యులు తెలిపారనీ పేర్కొన్నారు. పునెం సత్యనారాయణ మరణ వార్త విన్న మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు దిగ్భ్రాంతికి గురై, చాలా మంచి మనిషి అర్ధంతరంగా చనిపోవటం చాలా విచారకరమని, ఆయన సిపిఎం పార్టీ కి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## తామరాడలో అయ్యప్ప స్వామి లక్ష బిల్వర్చన పూజకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో లక్ష బిల్వార్చన పూజ ఘనంగా నిర్వహించారు,అనంతరం పడిపూజ నిర్వహించారు, కాయల వీరబాబు స్వామి 18 సార్లు అయ్యప్ప మాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా లక్ష బిల్వార్చన పూజను తామరాడ స్వాములు ఏర్పాటు చేశారు.అయ్యప్పస్వామి లక్ష బిల్వార్చన మరియు పడిపూజకు తామరాడ స్వాముల ఆహ్వానం మేరకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాయల మణికంఠ,గంధం బాబీ, కాయల వీరబాబు స్వామి,సుంకర రాజు,ఎలుగుబంటి శ్రీను, ఇతరులు ఉన్నారు

## వాణీ నవదుర్గ అమ్మవారి సన్నిధిలో భారీ అన్న సమారాధన


ప్రజాభూమి శంఖవరం :



మండల కేంద్రం శంఖవరం గ్రామ శివారులో గల శ్రీ వాణీ నవదుర్గ అమ్మవారి సన్నిధిలో బుధవారం భారీ అన్న సమారాధన గావించారు. విజయదశమి వేడుకలను పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ వాణీ నవదుర్గ అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ఏ నాడో మన పూర్వీకులు తేటతెల్లం చేసారన్నారు. కులం, మతం చూడకుండా అందరూ సమానమే అనే భావంతో అన్నదానం నిర్వహించేది ఒక్క సనాతన ధర్మంలోనే ఉందన్నారు.కార్యక్రమంలో టిడిపి నేతలు బొర్రా వాసు, రౌతు శ్రీను, దాసరి రాకేష్, జట్లా శ్రీను, మురాలశెట్టి అబ్బాయి,తిరంశెట్టి రమణ, కర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై రైతుల వద్దకు వెళ్ళేందుకే గ్రామ సభలు

ప్రజాభూమి శంఖవరం :





గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రీ సర్వే వల్ల ఎన్నో భూములు తప్పుల తడకగా మారాయని, వాటిని క్షేత్రస్థాయిలో సరిదిద్దేందుకు రైతుల వద్దకు వెళ్ళేందుకే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని శంఖవరం డిప్యూటి తహశీల్దార్ ఎస్ కిరణ్ కుమార్ అన్నారు. శంఖవరం మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ ఈగల విజయదుర్గ, మాజీ జెడ్పిటిసి ఈగల అప్పారావు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామసభనిర్వహించారు. ఈ గ్రామసభలో 35 మంది రైతులు అర్జీలు సమర్పించుకుని, తమ సమస్యలను గ్రామసభదృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ఈగల రాజబాబు, ఈగల శివ, పల్లా అర్జున రావు, విఆర్వో సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు బాధితులను ఆదుకోవాలని రాస్తారోకో

ప్రజాభూమి ,వేలేరుపాడు



పెద్ద వాగు ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన గ్రామాలలోని ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బుధవారం అల్లూరి నగర్ ప్రధాన రహదారిలో మూడు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీ నాయకుడు ఎస్.కె గౌస్ మాట్లాడుతూ జూలై నెలలో సంభవించిన భారీ వరదల కారణంగా పెద్దబాబు ప్రాజెక్టు తెగిపోయి వేరుపాడు మండలంలోని పలు గ్రామాలు కొట్టుకుపోయాయని ఆ సమయంలో గృహాలతో పాటు గృహపకరణ సామాగ్రి, పశువులు వంటి నష్టాలు పెద్ద మొత్తంలో జరిగాయన్నారు. ఆ విధంగా నష్టపోయిన వారిని ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యా యని ఆరోపించారు. వారందరికీ నష్టపరిహారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా మూడు గంటల పాటు రాస్తారోకో కొనసాగడంతో వాహనాలన్నీ నిలిచిపోయి ప్రయాణికులుఇబ్బందులకు గురి అయ్యారు.ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ రాస్తారోకో వద్దకు వెళ్లి ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో, ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపందా నాయకులు సిరికొండ రామారావు, ముత్యాలరావు, చంద్రరావు తదితరులంతా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రచార మాధ్యమాలద్వారా అవగహన కల్పించండి

### పౌరసంబంధాల శాఖకు యనమల ఆదేశం

ప్రజా భూమి తుని



ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పౌరసంబంధాల శాఖేదే కీలక పాత్ర అని శాసన మండలిలో సభాపక్షనేత యనమల రామకృష్ణుడు అన్నారు.తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో యనమలను పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున,ఎపీఆర్వో రవి యనమలను మర్యాదపూర్వకంగాకలిశారు. ఈసందర్భంగా పౌరసంబంధాల శాఖ పనితీరును సమీక్షించిన యనమల ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు ప్రసార సాధనాల ద్వారా సమర్ధవంతంగా ప్రచారం చేయాలని యనమల ఆదేశించారు

## నాయకంపల్లిలో అగ్నిహోత్రిని ఆలయ శంకుస్థాపనకు ముఖ్యమంత్రిచంద్రబాబుకు ఆహ్వానం

### –శృంగేరి పీఠంఆంధ్ర తెలంగాణ ప్రతినిధి బంగారయ్య శర్మ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కాకినాడ జిల్లా నాయకంపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న అతిపెద్ద అగ్నిహోత్రుని ఆలయ శంకుస్థాపన నవంబర్ 26వ తేదీన నిర్వహిస్తున్నారు ఈ శంకుస్థాపనకు శృంగేరి పీఠాధిపతులు విచ్చేస్తున్నారని ఈ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆహ్వానించిన ఆంధ్ర తెలంగాణ శృంగేరి ప్రతినిధి బంగారయ్య శర్మ, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం గోకవరం ఆటో యూనియన్ అందించిన 88 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి చంద్రబాబుకి అందించిన జ్యోతుల నెహ్రూ అనంతరం జై ద్వారకా పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్యరాజు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదవటం, రాయడం తెలిసి ఉండి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. నిధి మీనా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రతి ఒక్కరూ చదవటం, రాయడం తెలిసి ఉండి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్వహించేఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు.

పదిహేనేళ్లకు పైబడిన వయస్సు వారిలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించే ఉద్దేశంతో నిర్దేశించిన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమ అమలును బుధవారం ఇంచార్జ్ కలెక్టర్ నిధి మీనా జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పాఠశాల, వయోజనవిద్య, డీఆర్‌డీఏ, గ్రామ–వార్డు సచివాలయాలు, ఐసీడీఎస్‌బీ సమాచార, పౌర సంబంధాల శాఖకు చెందిన అధికారులతో ఆమె మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిసారించాయని, పథకం లక్ష్యాల సాధనకు అధికారులు తమ వంతు కృషి ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని ఆయాలు, కుక్‌లు, హెల్పర్లు, నైట్ వాచ్‌మ్యాన్లు, అంగన్వాడీ సహాయకులలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. తొలిదశలో జిల్లాలో ఏడువేల మంది లబ్ధిదారులను గుర్తించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. తొలుత విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీవోఏ), క్లస్టర్ కోఆర్డినేటర్ల ద్వారా గుర్తించిన లబ్ధిదారులకు శిక్షణ అందించేందుకు ప్రతి పదిమందికి ఒక వాలంటీర్ టీచర్‌ను గుర్తించాల్సి ఉందన్నారు. ఇద్దరు మండల స్థాయి అధికారులకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ లో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అనంతరం జిల్లాస్థాయిలో, మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నవంబర్ నుండి సాయంత్రం రెండు గంటల పాటు తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్ లో ఉల్లాస్ కార్యక్రమ నోడల్ అధికారి జి.ప్రసాద్‌రావు, డిఆర్ డిఎ పిడి శ్రీనివాసరావు, ఏపీవో ఎం.సింగయ్య, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి,గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి ఉన్నారు.

## శ్రీనగర్ కాలనీ పార్కులో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

### మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాభూమి, అనంతపురము



మేయర్సంబంధిత అధికారులు

కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.బుధవారం శ్రీనగర్ కాలనీలోని పాత పార్క్ లో కాంపౌండ్ వాల్ ఇటీవల కురిసిన వర్షాలు కి కూలిపోయిందిని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి పాలకవర్గం సభ్యులు దృష్టికి తీసుకురావడంతో.. వెంటనే మేయర్, డిప్యూటీ మేయర్లు స్పందించి పార్కులు పరిశీలించారు. చాలామంది ప్రజలు వాకింగ్ కి స్థానిక ప్రజలు పార్కులో విశ్రాంతి తీసుకోవడానికి వస్తూ ఉంటారని, కాంపౌండ్ వాల్ పడిపోవడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉన్నదని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఈఈ రాధాకృష్ణ. డిఈ సుభాష్ చంద్రబోస్ కు త్వరితగతిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పార్క్ లోపల గ్రీనరీ నిర్మాణానికి కావాల్సిన ఎస్టిమేట్స్ ను వేయవలసిందిగా ఆదేశించారు.

## కష్టపడి పని చేస్తే ఎంతవరకైనా సహకరిస్తా

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవు
- మున్సిపల్, సచివాలయ, శానిటరీ సిబ్బందితో ఎమ్మెల్యే దగ్గుపాటి
- అనంత నగరపాలక సంస్థను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని సూచన

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



మున్సిపల్, సచివాలయ, శానిటరీ సిబ్బంది, అధికారులు కష్టపడి పని చేస్తే ఎంతవరకైనా సహకరిస్తానని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే మాత్రం చర్యలు తీసుకోవాలని తానే మొదట చెబుతానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం నగరంలోని ఆర్.అండ్.బి. అతిథి గృహంలో మున్సిపల్, సచివాలయ, శానిటరీ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. నగరంలో పరిస్థితులు గురించి ఆయన చర్చించారు. ఇటీవల మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని, అక్కడ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందన్నారు. ఇక నుంచి అలాంటి పరిస్థితి ఉండకూడదన్నారు. శానిటరీ అధికారులు, సిబ్బంది ఉదయం 5.30 గంటలకే ఫీల్డ్ లోకి వెళ్లాలని అన్నారు. అధికారులు సచివాలయ సిబ్బంది సహకారంతో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మనందరి లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ స్థానిక సమస్యలను గుర్తించాలన్నారు. ఏవైనా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో మీరు బాగా కష్టపడి పని చేస్తే మీకు ఏ కష్టం వచ్చినా ఎంత దూరమైన వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. అదే సమయంలో మీరు నిర్లక్ష్యం వహిస్తూ.. ప్రజలను ఇబ్బంది పడితే కచ్చితంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతపురం నగరపాలక సంస్థను రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో ఉంచే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. మొన్నటి వరకు అనంతపురం నగరపాలక సంస్థ అంటే ప్రజల్లో ఒక చిన్న చూపు ఉండేదని.. అయితే రెండు నెలల నుంచి ఈ మార్పు కనిపిస్తోందన్నారు. ఇకనుంచి ప్రజలు అనంతపురం నగరం అంటే ఒక క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా భావించాలని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ అలరించే చిత్రం " క "

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



" క " అనే సినిమా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని వర్ధమాన నటుడు కిరణ్ అబ్బవరం అన్నారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కాకినాడ వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ " క " అనే సినిమా వినోద భరితంగా ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆహ్లాదపరుస్తుందన్నారు." క " అనే టైటిల్ కు అర్థం చివరిలో తెలుస్తుందన్నారు.అన్ని భాషలలో వస్తుందని తెలుగులో మాత్రం తాను డబ్బింగ్ చెప్పానన్నారు.ఈనెల 31న దీపావళి పండుగ సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందన్నారు.కె ఎ ప్రొడక్షన్స్ లో వచ్చే ఈ సినిమా కు రచయిత, దర్శకుడు సుజిత్&సందీప్, నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. పలువురు అభిమానులు ఆయనతో సెల్ఫీలు తీసుకున్నారు.

## త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో శాంతి భద్రతలు పై సి ఐ సత్యనారాయణ సమీక్ష.....

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పై మహిళా పోలీసు సిబ్బంది తో సి ఐ కె వి ఏస్ సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. బుధవారం సినిమా రోడ్డు లో స్టేషన్ ఆవరణ లో నిర్వహించిన సమీక్షకు పలువురు మహిళా పోలీసు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా గా సి ఐ సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే దీపావళి పండుగా దృష్ట్యా అక్రమ బాణా సంచా నిల్వలు ఉంటే తక్షణం సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గా గంజాయి అమ్మకాలు, శాంతి భద్రతలు కు విఘాతం కలిగించే అంశాలు ఏమైనా ఉంటే సమాచారం ఇవ్వాలని చెప్పారు. బహుళ అంతస్తుల్లో తప్పని సరిగా సీ సీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. ప్రతి వారం ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం లో సాంబమూర్తి నగర్, రాగం పేట, పల్లం రాజు నగర్,సూర్యనారాయణ పురం తదితర ప్రాంతాలకు చెందిన మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో ' మీకోసం

ప్రజా భూమి ప్రతీనిధి కాకినాడ



ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్థంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న' మీకోసం' స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో 'మీకోసం' సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ సంఘజీవి అయిన మనిషి ఈ సమాజం తనకు ఏమిచ్చిందని కాకుండా తాను సమాజానికి ఏమి చేయగలనని ప్రశ్నించుకోవాలని అన్నారు. ఆ దిశగా దినసరి వేతనం సంపాదించే యువకులు తమ సంపాదనలో కొంత శాతాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం అభినందనీయమని అన్నారు. సంఘ అధ్యక్షులు పిల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివ, సందీప్, బాబి ,వెంకీ, అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ఆల్ ఇండియ సివిల్ సర్వీసెస్ జిల్లా స్థాయి ఎంపికలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస్ కుమార్

పజా భూమి ప్రతీనిధి కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారి ఆదేశానుసారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలు పురుషులు మరియు మహిళల జిల్లా జట్టులను పంపు నిమిత్తము ఈ క్రింద తెలిపిన క్రీడాంశములలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస్ ఒక ప్రకటన లో బుధవారం తెలిపారు

1) అథ్లటిక్స్, 2) బాడ్మింటన్, 3) బాస్కెట్ బాల్, 4) క్యారమ్స్, 5) చెస్, 6 ) క్రికెట్, 7) ఫుట్ బాల్, 8) హాకీ, 9) కబడ్డీ, 10) లాన్ టెన్నిస్, 11) స్విమ్మింగ్, 12) ఖోఖో, 13) టేబల్ టెన్నిస్, 14) వెయిట్ లిఫ్టింగ్ /పవర్ లిఫ్టింగ్, 15) వాలీ బాల్, 16) యోగ, 17) రెజ్లింగ్, 18) బెస్ట్ ఫిజిక్.

స్థలము : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ జిల్లా

ఎంపికల ఈ నెల 29 తేది ఉదయం 8 గంటల నుంచి,

అర్హతలు : వయస్సు : పురుషులు మరియు మహిళలు (ఓపెన్) ప్రభుత్వ ఉద్యోగులై ఉండాలి . సమర్పించవలసిన ధ్రువ పత్రములు ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ, ఇటీవల తీయించుకున్న 1 పాస్ పోర్టు సైజు ఫోటో తప్పని సరిగా సమర్పించవలయును .

ఎంపిక విధానము:

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ వారి ప్రామాణికముల ప్రకారము, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి పర్యవేక్షణలో జరుపబడును.పై ఎంపికలకు హాజరగు అభ్యర్థులకు ఎటువంటి టీ ఎ /డి ఎ ఇవ్వబడదు . ఆశక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 28 తేది మధ్యాహ్నం 1గంట లోగా ఖచ్చితముగా ఏ ఏ క్రీడలలో పాల్గొనెదరో స్వయయముగా గాని ఈమైల్ (%dsakakinada2023@gmail.com%) ద్వార గాని రిజిస్ట్రేషన్ చేయించుకొనవలయును పైన తెలుపబడిన ధ్రువ పత్రములు తీసుకొని ఈ నెల 29 ఉదయం 8 గంటలకు పైన తెలిపిన వేదిక వద్ద ఎంపిక కార్యక్రమములో హాజరు కాగలరని కోరడమైనది.

## మనవత్వం చాటుకున్న గుడ్ ఫ్రెండ్స్ ఛారిటీ సభ్యులు
### పేదలకు నెలకు సరిపడు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజా భూమి కిర్లంపూడి




కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడి మండలం తామరాడ మరియు పాలెం గ్రామాల్లో గుడ్ ఫ్రెండ్స్ చారిటీ వారు మానవత్వాన్ని చాటుకున్నారు.తామరాడ గ్రామంలో ప్రగళ్ళపాటి రంగారావు గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సమయంలో గుడ్ ఫ్రెండ్స్ చారిటి వారిని సంప్రదించగా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందచేశారు.అలాగే పాలెం గ్రామంలో ఆడారి సన్యాసిరావు,పాపాయమ్మ వృద్ధ దంపతులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చారిటీ సభ్యులు పబ్బిరెడ్డి నాగచక్రం,మేకా సూర్య ప్రకాష్,బుర్రే సురేష్,మల్లెపూడి ఆదిలక్ష్మి,దూలం స్వీటీ మాదురి,ఎర్రం సుమ,ఉద్దగిరి రమణి,టిడిపి నాయకులు ఆళ్ల శివబాబు,పోతుల త్రాసుబాబు,మలిశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ లో చేరిన మురళీ కృష్ణంరాజు నిపలువురు మర్యాద పూర్వకంగా కలిసిన పార్టీ శ్రేణులు

ప్రజా భూమి ప్రత్తిపాడు

ఇటీవలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ముదునూరి మురళీ కృష్ణంరాజుని ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు,ఇతర ప్రజా ప్రతినిధులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఆయనని కలసిన వారిలో వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు,జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోన బాబ్జి,వై.సత్యనారాయణ పెద్దిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దేవ లక్ష్మణ్,ఎంపిటీసీ లొండ బాబు,దేవ వీరబాబు కె.యేసు బాబు తదితరులు ఉన్నారు. మురళీ కృష్ణంరాజు రాకతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుందని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సంబంధాలు కలిగిన ఆయన లాంటి వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



## పక్షులువాలని చెట్లతో.. ప్రజారోగ్యం పాడవుతున్నా పట్టించుకోని నగర పాలక సంస్థ

కాకినాడ జిల్లా కేంద్రంలో డిప్యూటీ సిఎం సమీక్ష ఆదేశాలు బేఖాతర్..
హైకోర్టు స్పందించినా పట్టించుకోని ప్రభుత్వం.
.ప్రతి చెట్టుకు ప్లకార్డులు కట్టి నిరసన చేపడతామంటున్నపౌరసంక్షేమ సంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాకేంద్రంలో ప్రజలకు అనారోగ్యకరంగా పర్యావరణానికి హానికరంగా వున్న కోనోకార్పస్ ఏడాకుల చెట్లు తొలగించకుండా నగర పాలక సంస్థ చేస్తున్న నిర్లక్ష్యం అత్యంత దురదృష్టకర మని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు. పక్షులు వాలని చెట్లు మానవాళి కి ఉపయోగం లేదని హైకోర్టు సైతం పేర్కొన్న ప్పటికీ కోనో కార్పస్ చెట్లు ఏడాకుల చెట్లు నరకకూడదని దాఖలైన కేసును ధర్మాసనం కొట్టి వేసినప్పటికీ దెయ్యం చెట్లను తొలగించే చర్యలు తీసుకోవడం లేదన్నారు. నగరంలో 35వేల విషపూరిత చెట్లు వుండగా వాటిని తొలగించి వేప వంటి మొక్కలు నాటించే ప్రక్రియ చేపట్టలేక ప్రజల ఆరోగ్యాలను గాలి కొదిలేసి చేతులెత్తేయడం తగదన్నారు. గత కమీషనర్ వెంకట్రావు బోట్ క్లబ్ పార్కులో వీటిని తొలగించగా ఆయన బదిలీ తరువాత వాటి జోలికి వెళ్ళడం లేదన్నా రు. అంచెలంచెలుగా తొలగించాల్సిన ప్రణాళిక చేపట్టక పోతే డిప్యూటీ ముఖ్యమంత్రి ఫోటోతో తొలగించాల్సి న ఆదేశాల ప్రకటన ప్లకార్డులను ప్రతి కోనో కార్పస్ ఏడాకుల చెట్ల కు నిరసనగా తగిలిస్తా మని రమణరాజు పేర్కొన్నారు. ఆరంభ శూరత్వంగా ప్రహసన ప్రాయం కావడం పట్ల ఎందుకు తొలగించ లేకపోతున్నారో ప్రకటన ద్వారా ప్రభుత్వం వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ఏడాకుల చెట్లు వలన శీతాకాలంలో వాటి పుప్పొడి కారణం గా ఉబ్బసం వ్యాధులు అధికం అవుతాయన్నా రు. తీవ్ర దుర్గంధం వ్యాపించడం వలన పార్కుల్లో వాకర్స్'భరించ లేరన్నారు. వీటి కారణంగా గర్భిణీలుగర్భస్రావం ఎదుర్కొం టున్న దురదృష్టకర దుస్థితి కూడా వుంద న్నారు.అసెంబ్లీలో రాష్ట్ర వ్యాప్తంగా వీటితొలగింపు కోసం ఆరోగ్యకర చర్చ చేయాల్సిన అవసరం వుందన్నారు.

## సింహాద్రిపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజా భూమి కిర్లంపూడి

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జోకా అమృత పేర్కొన్నారు.ముఖ్య అతిధిగా జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ హరి పాల్గొన్నారు.ప్రస్తుతం వరిలో వచ్చే వివిధ తెగుళ్ల పురుగులపై రైతులుగా అవగాహన కల్పించడం జరిగింది.రైతులందరూ కూడా పురుగుమందులను వాడకం తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడులను సాధించాలని తెలియజేశారు.రైతులకు మట్టి పరీక్ష నమూనా పత్రాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి వరప్రసాద్,పెద్దాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.దైవ కుమార్,డిఆర్సి వ్యవసాయ అధికారి సంజీవ్,మండల వ్యవసాయ అధికారి జోకా అమృత,గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఇళ్ల మధ్యలో బ్రాందీ షాపులా బాబోయ్....
### ఈ చర్యని తాము తీవ్రంగా పరిగనిస్తాము..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణం లోని జామి వారి వీధిలో, బ్రాందీ షాప్ వద్దంటూ స్థానికులు బుధవారం నిరసన చేపట్టారు.నివాస గృహల వద్ద మద్యం షాపులు ఏర్పాటు చేస్తే మహిళలకు చాలా ఇబ్బంది గా ఉంట్టుందని జామివారి వీధి కి చెందిన పలువురు మహిళాలు పురుషులు ఆవేదన వ్యక్తం చేసారు. తాము నివసిస్తున్న ఇండ్ల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేస్తే మేము తీవ్రంగా పరగనించి ఆందోళన కు దిగుతామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు హెచ్చిరించారు. గ్రామానికి దూరం గా మద్యం షాపులు ఏర్పాటు చేయాలని మద్యం సేవించిన వారి ప్రవర్తన మహిళల పట్ల చాలా భిన్నం గా ఉంటుందని వారు ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సామంతులు సూర్యకుమార్, సిరిపురపు రాజేష్, జామి ఆదినారాయణ, కాకాడ నాగేశ్వరరావు,జామి బుజ్జి,ఇంజరపు సూరిబాబు, జామి వెంకటరమణ, సేనాధిపతి రాజబాబు, జామి అమ్ములు, ధనలక్ష్మి వీధి సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర ఎరువుల యజమాన్యం పై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి.

### పేరవరం గ్రామంలో పొలంబడి నిర్వహించిన వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలంఎరవరం గ్రామం నందు వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ అధికారులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం బుధవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారిని బి. జ్యోతి రైతులతో మాట్లాడతు సమగ్ర ఎరువుల యజమాన్య జీవన ఎరువుల అజాతోబాక్టర్ , రైజోబియం ఇంక్యులెంట్ ద్రవరూప జీవన ఎరువులు, పాస్ఫో బ్యాక్టీరియా ఈ జీవన ఎరువులు ఉపయోగలు బ్యాక్టీరియా గాలిలో నుండి నత్రజని ఎరువులను తీసుకొని మొక్కవేరు నందు స్థిరీకరించి మొక్క ఎదుగుదలకు కావాల్సిన హార్మోన్ కూడా అందించును పై తెలిపిన జీవన ఎరువులు ఎటువంటి రసాయనకి ఎరువులతో కలపకుండా వాడాలని రైతులకు సూచించారు.తదుపరిక్షేత్రస్థాయిలో రైతులతో ప్రయోగాత్మంగా పాస్ఫో బ్యాటరీయా తయారీ కార్యక్రమాన్ని రైతులకు అవగాహన కల్పించే విధంగా నిర్వహించారు. బాగా కుళ్ళిన సేంద్రియ ఎరువుతో 100 కిలోల మెత్తగా పొడి చేసిన ఎఫ్వైఎమ్తో 1 కిలోల పిఎస్బి ఇనాక్యులెంట్ కలపాలి ఇలా కలిపిన మిశ్రమాన్ని వారం రోజులు నీడలో ఆరబెట్టి తదుపరి ఒక ఎకరా పొలంలో చెల్లుకోవాలి తెలిపారు.ఉద్యాన శాఖ అధికారి శ్రీ వల్లి మాట్లాడుతూ అరటి, పమొయిల్, పందిరి కాయ కూరగాయలు పంటల సాగు సలహాలు సూచనలు రైతులకు అవగాహనా కల్పించారు. అలాగే అయిల్ పామ్ విస్తరణ పథకం ద్వారా మొక్కలు కావాల్సిన రైతు సేవ కేంద్రం కు సంప్రదించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంకు మండల వ్యవసాయ అధికారిని బి.జ్యోతి, ఉద్యాన అధికారి శ్రీవల్లి, ఆర్ ఎస్ కే సిబ్బంది కె. సింహాద్రి, టీ. సీతారామ్మయ్య, రైతులు కర్రీ సూర్యప్రకాశ రావు, కర్రీ సుబ్బారావు, దేగల సత్యనారాయణ, ఏలూరి రాంబాబు, కంపరపు చెల్లారావు, చెరుకు శ్రీను వేమగిరి సత్యానందం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి పాల్గొన్నారు.

## కుమ్మరిలోవ నిర్వాసితులకు గుడ్ న్యూస్
### పరిహారం చెల్లింపులకు యనమల గ్రీన్ సిగ్నల్

ప్రజా భూమి తుని

పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లింపునకు సర్కార్ సానుకూలత వ్యక్తం చేస్తూ నిధులను కూడ విడుదల చేసింది.తుని మండలం కుమ్మరి లోవ కాలనీని పోలవరం కాల్వ కోసం ఖాళీ చేయించక తప్పలేదు.ఈనేపథ్యంలో నిర్వాసితుల పక్షాన నిలిచిన శాసన మండలి సభా పక్ష నేత యనమల రామకృష్ణుడు పరిహారం చెల్లింపులకు విశేష కృషి చేశారు.ఇంకా దాదాపు 115మంది నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సింది.యనమల కృషితో మిగతా నిర్వాసితులకు కూడ పరిహారం చెల్లింపునకు నిధులు మంజూరు చేసింది.ఒక్కొక్కరికి ఆరులక్షల పదివేలు చొప్పున నిర్వాసితులకు పరిహారం అందనుంది. తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో యనమల రామకృష్ణుడు ఈవిషయమై ఆర్డీవో రమణి, రెవిన్యూ అధికారులతోసమీక్షించారు.అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో రాజుపేట హౌసింగ్ స్కీమ్ కు భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై కూడ యనమల సమీక్షించారు పోలవరం ఈఈ గోవిందు, సర్వేయర్ దేముడు తదితరులు పాల్గొన్నారు



## ఇదేం పోలవరం పరిహారం అవ్వా !

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయతీ పత్తిపాక గ్రామాల్లో బుధవారం గ్రామసభ పెట్టి, అధికారులు ఇంటి వ్యాల్యూషన్, యజమాని పేర్లు చదివి వినిపించగా, అది విన్న నిర్వాసితులు షాక్ గురై తేరుకొని ఇదేం పోలవరం పరిహారం అవ్వా అంటూ పోలవరం నిర్వాసిత బాధితులు వాపోతున్నారని, చిన్న మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అన్నారు. అధికారులు తెలిపిన ఇంటి వ్యాల్యేషన్ ఒక ఇంటికి వెలివేషన్ 20 వేలు, మరొకరికి 30 వేలు, 54 వేలు, 18 వేలు చదివి వినిపించడంతో నిర్వాసితులు దిగ్భ్రాంతికి గురయ్యారనీ అన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం ఎన్నో త్యాగాలు చేసి గోదావరి శబరి పొంగినప్పుడల్లా వరదలకు ఇబ్బంది పడుతున్న బాధితులకు న్యాయం చేయాలని, అలాగే ఇంటి వ్యాలేశన్ చేసి తకువ ఎమౌంటు వేసిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని, అలాగే బాధితులకు మళ్లీ రిసర్వ్ చేసి న్యాయం చెయ్యాలని అధికారులను కోరారు. లేని పక్షంలో చింతూరు ఐటీడీఏ ముందు దీక్షలకు దిగుతామని ఆయన తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ కు ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామని, మాకు న్యాయం చెయ్యని పక్షంలో న్యాయ పోరాటం కోసం పాడేరు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు దీక్షలకు దిగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటం జయరాజు, ఉయాక రవి, యు పసాద్, పి కన్నారావు, ఎస్ రాముడు, పి జనకమ్మ, ఆర్ లక్ష్మణ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం తొలి ధాన్యం కొనుగోలు సొమ్ము చెల్లింపు

## -కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతు ఖాతాకు జమ

## - జెసి చిన్న రాముడు

ప్రజా భూమి నల్లజర్ల



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి 2024-25 ఖరీఫ్ సీజన్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం సొమ్మును 48 గంటల్లోగా రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు అప్పసాని నాగమణి 16.40 మెట్రిక్ టన్నుల కామన్ వెరైటీ రకం ఖరీఫ్ ధాన్యం అక్టోబరు 21 న సేకరణ చెయ్యడం జరిగింది. ఇందు నిమిత్తం రైతుకు చెల్లింపులు చెయ్యవలసిన రు.37,720 రూపాయలు బుధవారం రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జెసి చిన్న రాముడు తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లో నగదు చెల్లింపు జరపడం పట్ల రైతు నాగమణి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ప్రకాశరావు పాలెం రైతూ సేవా కేంద్రాన్ని జిల్లా పౌర సరఫరాల అధికారి జెవిఎస్ ప్రసాద్ సందర్శించి రికార్డులను పరిశీలించడం జరిగింది.

# రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ గా నండూరి సుబ్బారావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఎంతో ప్రాముఖ్యత కలిగిన రాజమండ్రి ఛాంబర్ కు కొత్త కార్య వర్గం కొలువుతీరనుంది. ఈ కార్యవర్గంలో ప్రముఖ కేబుల్ దిగ్గజం నండూరి సుబ్బారావు ను డైరెక్టర్ పదవి వరించింది. సీతంపేట కేబుల్ ఆపరేటర్ గా నండూరి సుబ్బారావు అందరికి సూపరిచితులు. కేబుల్ రంగం నుండి నండూరి సుబ్బారావు ను డైరెక్టర్ గా నిర్ణయించడం జరిగింది. సీసీసీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పంతం కొండలరావు ప్రోద్భలంతో తనకు ఈ గౌరవం దక్కింది అని నండూరి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఛాంబర్ పెద్దలకు,కేబుల్ అపరేటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు. గురువారం సాయంత్రం 5 గంటలకు గౌతమి ఘాట్ వద్ద ఉన్న ఛాంబర్ కల్యాణ మండపంలో జరుగు అభినందన సత్కార సభకు కేబుల్ ఆపరేటర్లు అందరూ హాజరు కావాలని నండూరి కోరారు.

# జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల చెల్లింపు ప్రారంభం

## కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతుల ఖాతాకు సొమ్ము జమ

## మండల పరిధిలో 3 ఎఫ్ టి వో లకు చెందిన రూ .3 లక్షల సొమ్ము జమ

## - జెసి ఎస్ .చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం చెయ్యడం జరిగిందని, అందుకు అనుగుణంగా సొమ్మును 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాలకు నేడు నేరుగా జమ చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొవ్వూరు మండలం ధర్మవరం రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో అక్టోబరు 21 , 22 తేదీల్లో ఇద్దరూ రైతుల నుంచి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పండించిన ధాన్యాన్ని సేకరణ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఇందు నిమిత్తం రైతు పోలిశెట్టి శేషయ్య నుంచి "గ్రేడ్ - ఏ రకం" అక్టోబరు 21 న 60 మెట్రిక్ టన్నులు , అక్టోబర్ 22 న 32.4 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. అదే విధంగా అక్టోబర్ 22 వ తేదీన పిన్నేటి రమేష్ నుంచి 37.2 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసినట్లు పేర్కొన్నారు. ఇందు నిమిత్తం పి. శేషయ్య కు రూ.2,14,368 రూపాయలు పి. రమేష్ కు రూ.85,560 రూపాయలు లు బుధవారం సేకరణ కు సంబంధించిన సొమ్ము మొత్తాన్ని జమ చేయడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ కు సంబంధించిన సొమ్ము 48 ల్లోగా జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమర వీరులకు జోహార్లు!

## గొల్లపాలెంలో విద్యార్థులతో బారీ ర్యాలీ.





ప్రజాభూమి, రామచంద్రపురం

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని బందనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామచంద్రపురం నియోజక˘వర్గం బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ కుమారుడు (ఎన్ఆర్ఐ )డాక్టర్ దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది కాలేజీ విద్యార్థులు జేఎసి నాయకులు కాకినాడ -కోటిపల్లి ప్రధాన రహదారిలో కాజులూరు సెంటర్ నుండి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వరకు ఎస్సై ఎం మోహన్ కుమార్, పోలీస్ సిబ్బందితో పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ బారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సందర్భంగా మండల పరిధిలోని గొల్లపాలెం పోలీస్ స్టేషన్ వద్ద అమరులకు బంధనపూడి గ్రామ సర్పంచ్ కూటమి నాయకులు, జేఏసీ లీడర్ల సమక్షంలో ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ వద్దకు చేరి భారీ ర్యాలీ పాల్గొని అమరులైన పోలీస్ సిబ్బందికి నివాళులు అర్పించారు. తొలుత కాజులూరు సెంటర్లో బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం పపోలిస్టేషన్ వద్ద అమరులైన పోలీస్ వీరులు త్యాగాలను గుర్తు చేసి కొనియాడారు. ఈకార్యక్రమంలోదేగల సత్యన్నారాయణ ,పోలీస్టేషన్ సిబ్బంది,కూటమి నాయకులు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న కూటమి నాయకులు

ప్రజాభూమి, విజయవాడ



విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని కూటమి నాయకులు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేశ్, విజయవాడ ఎం.పీ కేశినేని చిన్ని, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తదితరులు బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు ఆలయ అర్చకులు, వేద పండితులు , ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేయగా ఈ ఓ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని దుశ్శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పీపుల్స్ తహసీల్దార్ గా రెవిన్యూ అధికారి పనితీరు ఉండాలి

## తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి

## ఇకపై రెవిన్యూ అధికారుల సమావేశంలో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తాం

## - కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






ఏదైనా ఒక అర్జీ పరిష్కారం కోసం వేచి ఉండే ధోరణితో కాకుండా, సమయానుకూలంగా ప్రవర్తించే తీరును బట్టి అర్జిదారుడు సంతృప్తి స్థాయి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ దృశ్య మాధ్యమ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రెవిన్యూ అధికారుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , ఏదైనా సమస్య పరిష్కారం కోసం ఆర్డీవో లు , తహసిల్దార్ లు క్షేత్ర స్థాయిలో ఎంతవరకు స్పందించారో అన్న వాటిపై ఆధారపడి ఉంటుందన్నారు. అర్జీ దారునికి అందుబాటులో ఉండడం, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసే విధానం బట్టే ఉంటుందన్నారు. మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు జిల్లా కలెక్టర్ కి రావడం పై కలెక్టర్ ప్రశ్నించారు. ఇకపై టూర్ డైరీ సమర్పించే క్రమములో క్షేత్ర స్థాయిలో ఎన్ని పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలన చేసినట్లు నివేదిక లో పొందుపరచాలని పేర్కొన్నారు. ఇకపై రెవిన్యూ అధికారుల సమావేశంలో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు
రికార్డు ఆఫ్ రైట్ కు అనుగుణంగా ఒక రెవిన్యూ అధికారి ఒక అర్జీని తిరస్కారం చేసిన తరువాత తిరిగి అదే అర్జీ వొస్తే పునః పరిశీలన పరిధిలో ఉందో లేదో నిర్ధారణ చేయాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. కొంత సమయం వెచ్చించి వారిని సంతృప్తి చెందేలా మాట్లాడి వాస్తవ పరిస్థితిపై అవగాహనా కల్పించాలన్నారు. మండల స్థాయిలో చర్యలు తీసుకోవలసిన వాటికీ అక్కడే స్పందన ఉంటే ప్రజల్లో వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు వారిని పిలిపించుకుని ఓపికగా వివరాలు తెలుసుకుంటే మనపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. సమస్య తెలుసుకునే ప్రయత్నం మనం చెయ్యగలిగితే తమకి తగిన న్యాయం చేకూరుతుందని అన్న విశ్వాసం పెంచేలా పనితీరు ఉంటే కలక్టర్ వద్దకు, ఇతర ఉన్నతాధికారులకు వొచ్చే అవకాశం లేదన్నారు. దిగువ స్థాయిలో పనిచేసే వారికి వారీ పరిధి మేరకు పనులను చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చెయ్యాలన్నారు. పీపుల్స్ తహసిల్దార్ లుగా రెవిన్యూ అధికారి పనితీరు ఉండాలనీ పేర్కొన్నారు. పాలసీ పరమైన అర్జీలు మాత్రమే కలెక్టర్ స్థాయిలో పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు నమ్మకం పెంచేలా రెవిన్యూ అధికారులు తీరును మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతర శాఖల అర్జీలు ప్రభుత్వ ఉత్తర్వులకు, నిర్దిష్ట నియమాలకు కట్టుబడి ఉంటాయి, అదే రెవిన్యూ సంబంధ అంశాలపై వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం భూ సంబంధ అర్జీలు ఉంటాయని పేర్కొన్నారు. .అర్జీలు పరిష్కారం కోసం మనం ఇచ్చే సమాధానం కనిపించే రీతిలో, అర్జీ దారుడు సంతృప్తి చెందేలా ఉండాలన్నారు.
ఇకపై టూర్ డైరీ సమర్పించే క్రమములో క్షేత్ర స్థాయిలో ఎన్ని పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలన చేసినట్లు నివేదిక లో పొందుపరచాలని పేర్కొన్నారు .మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు జిల్లా కలెక్టర్ కి రావడం పై కలెక్టర్ ప్రశ్నించారు. మండల స్థాయిలో చర్యలు తీసుకోవలసిన వాటికీ అక్కడే స్పందన ఉంటే ప్రజల్లో వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. దిగువ స్థాయిలో పనిచేసే వారికి వారీ పరిధి మేరకు పనులను చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చెయ్యాలన్నారు. పీపుల్స్ తహసిల్దార్ లుగా రెవిన్యూ అధికారి పనితీరు ఉండాలనీ పేర్కొన్నారు. పాలసీ పరమైన అర్జీలు మాత్రమే కలెక్టర్ స్థాయిలో పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు. పిజి ఆర్ ఎస్ ద్వారా ఇప్పటి వరకూ 1158 రెవిన్యూ పరంగ 1158 అర్జీలు రాగా, వాటిలో 825 కలక్టరేట్ కు, 152 మండల స్థాయి కి , ముఖ్యమంత్రి కార్యాలయం కి 23, ఉప ముఖ్యమంత్రి ద్వారా 6, ఇతరములు 152 ఉన్నాయన్నారు. రెవిన్యూ శాఖ పరంగా 42 అంశాలకు సంబంధించి అర్జీలు పరిష్కారం కోసం వొస్తాయని, వాటిలో మొదటి 10
అంశాలకు సంబంధించినవి 999 ఉండగా, మిగిలిన 32 అంశాలకు సంబంధించినవి 159 మాత్రమే ఉన్నాయని తెలిపారు. నాణ్యత తో కూడిన అర్జీలను పరిష్కారం చెయ్యకపోవడం వల్లనే అర్జీలు రీ ఓపెన్ అవుతున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. రెవిన్యూ అధికారుల సమావేశంలో రెవిన్యూ సంబంధ, ప్రజా ఫిర్యాదుల అంశాలపై చర్చించి వాటికీ నిర్ణయాత్మక మైన పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సర్వీస్ కు చెందినవి 321, ఆర్ వో ఆర్ 243 , ఆక్రమణలు 121 , భూసేకరణ 75 , సెక్షన్ 22 (ఏ) 58 ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , కలక్టరేట్ ఏ వో ఆలీ మహమ్మద్ , తహసీల్దార్లు , ఇతర రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ ను విమర్శించే స్థాయి పిల్లికి లేదు!తక్షణమే మంత్రికి క్షమాపణ చెప్పాలి.

## విమర్శలు వెనక్కి తీసుకుపోతే తగిన బుద్ధి చెబుతాం .

## ఎస్సీ, బీసీ సంఘాల నాయకుల డిమాండ్.

ప్రజాభూమి,రామచంద్రపురం




రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పై వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ చేసిన చౌకబారు ఆరోపణలు ఖండిస్తూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లాలోని పలు ఎస్సీ బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం రామచంద్రపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పిల్లి సూర్యప్రకాష్ మంత్రి సుభాష్ ప్ చేసిన ఆరోపణలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ కాటే సుబ్రహ్మణ్యం మాట్లా దుతూ మాజీమంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ ఒక దళిత వాలంటీర్ను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో వ్యక్తిగత కారణాలతోమంత్రి సుభాష్ అధికారులపై ఒత్తిడి చేసి తన కుమారుడిని అన్యాయంగా కేసులో ఇరికించారంటూ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ విషయమై రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తమ మనోభావాలను దెబ్బతీసిందని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా ప్రజా ప్రతినిధిగా, మంత్రి చేస్తున్న సేవలను, అభివృద్ధికార్యక్రమా లను చూసి ఓర్వలేక పలు ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. తక్షణం ఆ మాటలను ఉపసంహరిం చుకుని మంత్రి సుభాష్ కు భేషరతుగా గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన బాధితుని కుటుంబ సభ్యులు మంత్రిని కలిసి తమకు న్యాయం చేయాలని కోరగా సుమారు రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న కేసును పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారిని కోరడంతో కేసు పురోగతి సాధించింది అన్నారు. హత్యకు గురైన వాలంటీర్ కుటుంబానికి అండగా ఉండాల్సిన నాయకులు, బాధిత కుటుంబానికి సహకరించిన మంత్రిపై బురద చల్లడం కదు విచారమన్నారు. ద్రాక్షారామ గ్రామ సర్పంచి కొత్తపల్లి అరుణ, ఉందూరు వైస్ సర్పంచ్ పి రజనీ కుమార్, వెలం పాలెం సర్పంచ్ టేకుమూడి సత్యనారాయణ, టీడీపి నాయకులు దొంగల శ్రీధర్, మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, బీసీ నాయకులు వి. అర్జున్ రావు లు మాట్లాడుతూ మంత్రి సుభాష్ ను దళిత ద్రోహిగా చిత్రించి, ఆయనపై లేనిపోని నిందలు మోపటం సరికాదని, మాటలు తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. శిరోమండలం కేసులో ప్రధాన నిందితుడైన తోట త్రిమూర్తులకు అండగా నిలిచిన పిల్లి సూర్యప్రకాష్ దళిత ద్రోహి కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ బాబు డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన పార్టీలో కొనసాగుతున్న మీరు దళిత ద్రోహులు కాదా అని విమర్శించారు. వైయస్ జగన్ పాలనలో దళితులపై ఎన్నో దాడులు జరిగాయని, అక్రమ కేసులు బనాయించారని పెద్ద ఎత్తున ఆరోపించారు. ఎప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా మాట్లాడకపోతే తగిన విధంగా బుద్ధి చెబు దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డీవోను కలిసిన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు!

ప్రజాభూమి, రామచంద్రపురం.

ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పక్షాన నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారిణి ఖతిబ్ కౌసర్ భానోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారిణి ప్రజా సమస్యలపై ఉద్యోగులందరూ కలిసిమెలిసి పని చేద్దామని, ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. దీనితో పాటుగా దీపావళి సందర్భంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీనికి వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి పనిచేయాలని కోరారు. అలాగే సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాన్



గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రామచంద్రపురం యూనిట్ ప్రెసిడెంట్ చిక్కాల సూర్యారావు, కార్యదర్శి కారుపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాధవరపు కాశీ విశ్వేశ్వరరావు, నాగబాబు, రాంబాబు, కామేశ్వరరావు, శ్రీనివాస్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే లక్ష్యంగా "అనంత"కు మహిళా మార్ట్ లు తీసుకొస్తాం

## - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడి

## - పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదు

## - మహిళా సంఘాల నిధుల విషయంలో అక్రమాలను ఉపేక్షించను : ఎంఎల్ఏ

ప్రజాభూమి, అనంతపురము

స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అనంతపురం నగరంలో మహిళా మార్టులను తీసుకొస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ, మెప్మా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. పింఛన్ల పంపిణీ అలాగే స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణాలు వారి జీవన పరిస్థితి, ఇతర అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. నియోజకవర్గ పరిధిలో ఎంతమంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు. వారు తీసుకున్న రుణాలు, అలాగే వారికి అందుతున్న ఉపాధి, అన్నింటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అర్హత ఉన్న వారికి మాత్రమే పింఛన్లు అందాలని స్పష్టం చేశారు. ఎవరైనా అర్హత లేకుండా పింఛన్లు తీసుకుంటున్నట్లయితే అలాంటి వారిని గుర్తించాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీలో రాజకీయాలకు తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇందులో భాగంగా అనంతపురం నగరంలో మహిళా మార్టులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. మనం ఏ కార్యక్రమం చేపట్టినా వారికి మెరుగైన ఉపాధి ఆదాయం ఉండేలా చూడాలన్నారు. మరోవైపు కమ్యూనిటీ హాల్స్ కావాలని స్వయం సహాయక సంఘాల మహిళలు అడుగుతున్నారని, ఎక్కడైనా భవనాలు ఖాళీగా ఉంటే వాటిని వినియోగించుకోవాలన్నారు, లేదా ఎక్కడైనా స్థలం ఉంటే అక్కడ భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకనుగుణంగానే మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాలని ఎంఎల్ఏ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పీడీ ఈశ్వరయ్య, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఏరియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



## దాత సహకారంతో నిరుపేద వృద్ధురాలికి ఇంటి పైకప్పు పట్ట అందజేత



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండల కేంద్రంలోని గజ్జలకొండ గ్రామంలో నివసిస్తున్న జమ్మలమూడి బాలనాగమ్మ అనే నిరుపేద వృద్ధురాలికి కంటి చూపు మందగించి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తాను నివసిస్తున్నటువంటి గృహం గులకరాళ్ళతో మట్టితో నిర్మితమై కర్రలతో ఏర్పరిచిన రేకుల షెడ్డు గత కొన్ని రోజులుగా వర్షాల కారణంగా తడిసిపోయి పడుకోవడానికి కూడా వీలు లేకుండా రంధ్రాలు ఏర్పడి వర్షం నీరు కారుతుండడంతో చేసేదేమి లేక సహాయం చేయమని కోరగా వెంటనే స్పందించి దాత ఎల్లంపల్లి సుబ్బారావు జై కిసాన్ న్యూస్ రెపోర్టర్ ఆర్థిక సహకారంతో బాలనాగమ్మ గృహానికి దగ్గరుండి ఇంటి పైకప్పు పట్ట వేయించి నసతి కల్పించినందుకు బాలనాగమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి నిరుపేద పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందచేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించ వలసిందిగా కోరడమైనది. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో ఎల్లంపల్లి సుబ్బారావు (జై కిసాన్ న్యూస్ రిపోర్టర్) మరియు హొంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు

## పేదలకు ఆహార ప్యాకేట్ల పంపిణీ
### మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని పేదలకు ఆహార ప్యాకేట్లను మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పట్ల ఉదారతతో, వారికి అపన్న హస్తం అందించే విషయంలో తమకు తమ తండ్రియే స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఆయన నింపిన ఈ స్ఫూర్తితోనే తాను పలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కారణమన్నారు. నేటికీ తన తండ్రి లేరన్న లోటు కనిపిస్తోందని, సేవా చేయడం ద్వారా ఆయన లేని లోటును తీర్చుకొనే ప్రయత్నం తాను చేస్తున్నానని సయ్యద్ గౌస్ మోహియిద్దీన్ వెల్లడించారు. తన తండ్రి ప్రధానోపాధ్యాయులగా పనిచేశారని, తమతోపాటు తనవద్ద చదివే విద్యార్థులకు ఆయన సేవాతత్వం, ప్రేమ, ఉదారణత గుణంను నేర్పించారని పేర్కొన్నారు. అందుకే తన తండ్రి స్మరణలో భాగంగా మాస్టర్ సోషల్ సర్వీస్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు తాను చేపడుతున్నానని ఆయన వెల్లడించారు.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెల్లడి





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రే మోన్మాది చేతిలో తీవ్రం గా గాయపడి కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ ఆది వారం తెల్లవారు ఝూమున మృతి చెందిన బద్వేలు వాసి విద్యార్థిని మృతి పట్ల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజు లుగా రాష్ట్రంలో చిన్నారుల పై జరుగుతున్న దారుణాలను ఆయన ప్రస్థా వించారు. ప్రేమ పేరుతో మైనర్ బాలి కలపై దాడు లు చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలనీ సూచించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుం బానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చర్య లు తీసుకోవాలని కోరారు.. ఇటువంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రామనపల్లి,ఇరిగేపల్లిలో పల్లె పండుగ వారోత్సవాలు



ప్రజాభూమి,మడకశిర:

అగళి మండలం రామనపల్లి,ఇరిగేపల్లి నరశంబుధి,కసాపురం అగళి ఎస్సీ కాలనీలో బుదవారం పల్లె పండుగ కార్యక్రమంలో నిర్వహించారు.కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిట్టిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనియర్,పాండురంగప్ప, జడ్పిటిసి ఉమేష్ ,రవి మండల కన్వీనర్లు , ఎంపీడీవో , ఉపాధి హామీ సిబ్బంది,కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జిలు, సర్పంచులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు,అన్ని అనుబంధ కమిటీ నాయకులు బిజెపి జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలను పరిష్కరించండి
### - అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ



ప్రజాభూమి, అనంతపురము

రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం రైల్వే సమస్యలపై సికింద్రాబాద్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. బెంగళూరు ప్యాసింజర్ రైలును అనంతపురము వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చిన కాపీని కూడా అరుణ్ కుమార్ జైన్ కు అందజేయడం జరిగిందని ఎంపీ తెలిపారు. అతి త్వరలో అనంతపురము వరకు పొడిగించి రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామని అరుణ్ కుమార్ జైన్ తెలియజేశారన్నారు. ఇక, రాజధాని ఎక్స్ప్రెస్ ను అనంతపురం స్టేషన్ నందు ఎప్పుడు నిలుపుదల చేస్తున్నారని రైల్వే జీఎంను అడిగి తెలుసుకున్నామన్నారు. ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రైల్వే జనరల్ మేనేజర్ ని కోరామన్నారు. అనంతపురం రైల్వేస్టేషన్లోని లిఫ్ట్ పనులను అతిశీఘ్రగతిన పూర్తి చేయాలని కోరినట్లు ఎంపీ తెలియజేశారు. అలాగే అనంతపురం రైల్వేస్టేషన్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పై త్వరగా చర్యలు తీసుకోవాలని, పనులు పూర్తి చేయాలని కోరామన్నారు. అలాగే, కిసాన్ రైల్ ను ప్రారంభించాలని కోరుతూ, గతంలో ఇచ్చినటువంటి అనేక రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే, జనరల్ మేనేజర్ దృష్టికి అనంతపురం ఎంపీ తీసుకెళ్లి, తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.

## మండలాధికారులను కలిసిన బిజెపి యువ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జీవి రెడ్డి.



ప్రజాభూమి మార్కాపురం

పెద్దారవీడు మండల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో జాన్ సుందర్ రావు ను పెద్దారవీడు రెవిన్యూ అధికారి శైలేందర్ కుమార్ ను భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి కలిశారు తనతోపాటు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మండల అధ్యక్షులు పాలంకయ్య తదితరులు కలిశారు అనంతరం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో పలు గ్రామాల నుంచి సమస్యలు వారికి వివరించారు దీంతోపాటు గ్రామాలలో రోడ్డు లేక ప్రజలు తీరం స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాటిపైన కూడా ఎంపీడీవో ప్రత్యేక దృష్టి సాధించి గ్రామాలలో అభివృద్ధి చేయాలని సూచించారు. పెద్దారవీడు మండలంలో అధిక సంఖ్యలో రెవిన్యూ సమస్యలతో ప్రజలు మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తాసిల్దార్ నీ బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఏవైనా గ్రామాలలో సమస్యలు ఉంటే నిత్యం మండలంలో అందుబాటులో ఉంటాము నిత్యం ప్రజలకు సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి మండల స్థాయి అధికారులను కలిసి వారికి సమస్యలు చెప్పుకోవచ్చని వారు సూచించారు. ఈ నేపథ్యంలోనే ఏపీఎం కృపమ్మ ను కలిశారు, మండలంలోని కేంద్ర ప్రభుత్వం మంజూర చేస్తున్న పిఎం ఈ జి పి పీఎం ఎఫ్ ఎం ఈ పథకాలను స్పష్టంగా అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి మన పథకాలు అందించాలని కృపమ్మకు తెలియజేశారు, గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలియక ప్రజలకు అర్థం కాని పరిస్థితిగా మారింది, తప్పనిసరిగా ఏపీఎం వెలుగు డిపార్ట్మెంట్ వారు కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని ఏపీ ఎం కృపమ్మను కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుపాల్గొన్నారు.

## పొలం పిలుస్తుందిలో ప్రత్తి పంటలో రైతులకు మెలకువలు తెలుపుతున్న ఏ.డీ.ఏ బాలాజీ నాయక్




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండలం ఇడుపూరు, బోడపాడు గ్రామాల యందు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్తి, కంది, పొగాకు పంట పొలాలను ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. ప్రస్తుతం తేమ పరిస్థితుల దృష్ట్యా ప్రత్తిలో వేరు తెగులు ఎండు తెగులు రాకుండా లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ తో పిచికారీ చేయాలని, మొక్కలు త్వరగా కొలుకోవడానికి 19.19.19 లను పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు.ప్రస్తుతం రబీ సీజన్ కు సంబంధిచి రైతులకు శనగ విత్తనాలను రాయితీపై అందజేయడం జరుగుతుందని, శనగ పైరు వేసే రైతులు రైతుసేవా కేంద్రాల యందు బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇడుపూరు సర్పంచ్ మండల అధ్యక్షులు రామాంజనేయులు రెడ్డి , వీ.హెచ్.ఏ సాయిరాం వీ.ఏ.ఏ పావనేశ్వరి బోడపాడు నాయకులు శేఖర్ ఇడుపూరు, బోడపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సాగునీటి వనరుల గురించి ఏ రోజు వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు

**-గత ప్రభుత్వ నిర్లక్ష్యమే.. నేటి ఈ వరదలకు కారణం**

**-అందుకే పొలాలు.. చెరువులుగా మారుతున్నాయి**

**-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం**

**-బండమీద పల్లి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**



ప్రజాభూమి, రాప్తాడు

గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేలాది ఎకరాలు పంటలు నీట మునగడానికి కారణమైందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు రాప్తాడు మండలం బండమీదపల్లి చెరువు తెగిపోయింది. ఈ నేపథ్యంలో బుధవారం పరిటాల సునీత అధికారులతో కలిసి చెరువుని పరిశీలించారు. చెరువు కింద ముంపునకు గురైన వరి, చీనీ పంటలు, కోతకు గురైన పంటపొలాలను పరిశీలించారు. బాధిత రైతులతో కలిసి వారి కష్టాలను విన్నారు. చెరువు ఎందుకు తెగిపోయిందన్నది అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మరమ్మతులు చేయాల్సి ఉన్నా.. ఏ రోజు గత ప్రభుత్వం పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సునీత ఆదేశించారు. అలాగే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ అనుకోకుండా భారీ వర్షాల వల్ల వరదలు వచ్చిన మాట వాస్తవమే అయినప్పటికీ.. నీటి ప్రవాహాలు ఎక్కడికక్కడ ముందుకు కదలక పొలాల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చిందన్నారు. ఏ రోజు కూడా చెరువుల మరమ్మతులు కానీ, కాలువల స్థితిగతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకే నీటి ప్రవాహాలకు అడ్డంకులు ఏర్పడి చెరువులు, కాలువలు తెగిపోయాయని సునీత అన్నారు. కనగానపల్లి, బండమీదపల్లి చెరువులకు ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. దీని వలన వేలాది ఎకరాల్లో కోట్ల రూపాయల విలువ చేసిన పంటను రైతులు కోల్పోయారన్నారు. చేతికొచ్చిన పంటను కోల్పోయి రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. అందుకే ప్రస్తుతమున్న పరిస్థితిని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు దృష్టికి తీసుకెళ్లామని.. ఆయన్ని ఒకసారి జిల్లాకు వచ్చి పంటలను పరిశీలించాలని కోరినట్లు వివరించారు. మంత్రి అచ్చన్నాయుడు కూడా దీనిపట్ల సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే చెరువులు, కాలువలు తెగిపోయిన అంశాన్ని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి నివేదిక తెప్పించుకున్నారన్నారు. వాటి మరమ్మతులకు నిధులు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మొత్తం పంట నష్టం పై నివేదికను అధికారులు సిద్ధం చేశారని ఈ వివరాలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్తామని సునీత అన్నారు. కచ్చితంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారమందే విధంగా చొరవ తీసుకుంటామన్నారు. చెరువులకు, కాలువలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా నిలిచిపోయే విధంగా పనులు చేస్తామని సునీత తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , డిష్ వెంకట్రాముడు, హెచ్ ఓ రత్నకుమార్ , ఇరిగేషన్ అధికారులు , నరేంద్ర శివయ్య ఫీల్డ్ అసిస్టెంట్ స్టోర్ డీలర్లు తదితర తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు .

## నదీ పరీవాహక ప్రాంతాల్లో హై అలర్ట్

**- హగరి, చిన్న హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు నదుల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. విజ్ఞప్తి**





ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో ప్రవహిస్తున్న హగరి, చిన్న హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు నదులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నదులు, రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలు హై అలర్ట్ గా ఉండాలన్నారు. ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రవహిస్తున్న హగరి, చిన్న హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు నదులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నదులు, రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలు హై అలర్ట్ గా ఉండాలన్నారు. ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. జిల్లాలో, కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాలో చెరువులు, వాగులు, కాలువలు, నదుల సమీపంలోని ప్రజలందరూ చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, వాగులు, కాలువలు, నదుల సమీపంలోని లోతట్టు, పరిసర ప్రాంతాల ప్రజలంతా ఎత్తైన ప్రాంతాలకు లేదా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. వర్షం వచ్చి వరద వస్తే ఎవరు వరదలో చిక్కుకోకుండా చూసు కోవాలన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పాలు, బ్రేక్ ఫాస్ట్ పంపిణీ

భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలైన అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామం, ఆటోనగర్ కాలనీ, తదితర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ . ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సూచనలతో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవసరమైన పాలు, బ్రేక్ ఫాస్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ శోభారాణి, తహసీల్దార్ మోహన్ కుమార్, రెవెన్యూ, పౌర సరఫరాల సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సొగసు చూడతరమా...!!!

**- అధ్వాన్నంగా ఆర్ అండ్ బి రహదారులు**

**- నిత్యం నరకాన్ని చూస్తున్న వాహన చోదకులు**

**- ప్రమాదమని తెలిసినా పట్టించుకుని అధికార యంత్రాంగం**





ప్రజాభూమి, హిందూపురంటౌన్

పట్టణంలోని ఆర్ అండ్ డి శాఖ ఆధీనంలో ఉన్న రహదారులు అడుగుకో గుంత ఏర్పడి అధ్వానంగా ఉన్నాయి. వాహన చోదకులు ఈ గుంతలో పడి నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినప్పటికీ ఆ శాఖ అధికారులు కనీసం గుంతలను సైతం పూడ్చడం లేదు. దీంతో వాహన చోదకులు నిత్యం నరకాన్ని చూస్తున్నారు. పట్టణంలో పెనుకొండ వైపు నుంచి బెంగళూరుకు వెళ్లే వాహనాల కోసం రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో బి ఎస్ టి పెట్రోల్ పంపు నుంచి పట్టుగూళ్ల మార్కెట్, రిలయన్స్ పెట్రోల్ బంక్, మున్సిపల్ కార్యాలయం ముందు నుంచి రహమత్ పురం సర్కిల్, ఆటో నగర్ మీదుగా బెంగళూరు రోడ్డుకు కలుపుతూ రోడ్డు వేశారు. ఈ రోడ్డు గతంలోని గుంతల మయంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో నీళ్లు నిలబడిపోయాయి. దీంతో ఈ రోడ్డులో వాహనదారులు ప్రయాణించాలంటే వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. మరీ ముఖ్యంగా రిలయన్స్ పెట్రోల్ బంక్ నుంచి ధర్మపురం సర్కిల్ వరకు అడుగుకో గుంత ఉంది. చిన్నపాటి వర్షానికి ఈ గుంతల్లో నీళ్లు నిలబడి పోతున్నాయి. నిత్యం ప్రయాణించే వారికి అక్కడ గుంత ఉందని పసిగట్టగలరు. కొత్త వ్యక్తులు ఈ రోడ్డులో వాహనాలను తీసుకొని వస్తే ఆ గుంతలో పడి గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యం నుంచి బయటకు వచ్చి నూతన రోడ్లు వేయకపోయినా.... ఆ గుంతల్లో కాస్త కంకర, మట్టి వేసి పూడ్చాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజా భూమి,రామచంద్రాపురం



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టాస్క్‌ఫోర్స్ జిల్లా కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ హరిత అన్నరు. రామచంద్రపురం మండలం, కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నెత్త కుప్పం విలేజ్ హెల్త్ క్లినిక్ ను బుధవారం ఆమె సందర్శించారు. నెత్తకుప్పంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె వైద్య బృందంతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.గ్రామంలో వున్న గర్భవతులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గురించి వివరించారు.గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. చిన్నారుల ఆరోగ్యం పై సూచనలు సలహాలు ఇచ్చారు. విలేజ్ హెల్త్ క్లినిక్ నందు పలు రికార్డ్ లును తనిఖీ చేసారు అనంతరం సచివాలయం వారిగా వైద్య సిబ్బందితో సమీక్ష చేశారు,ఈ కార్యక్రమంలో కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తేజస్విని,డాక్టర్ పూర్ణిమ,యస్వోనాగేంద్ర కుమార్,సూపర్ వైజర్ నరేష్ బాబు, డిపిఓ ప్రకాష్ ,ఎంపీహెచ్ ఓ ఎంవి వరప్రసాద్,సూపర్ వైజర్ సుబ్బలక్ష్మి ,యంయల్ హెచ్ పిలు, ఏయన్‌యంలుపాల్గొన్నారు

## చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ..!





ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం పవిత్ర సమర్పణ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి కొలువు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ ద్వార పూజ, కుంభారాధన, హోమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు.ఉదయం 9.30 గంటల నుండి యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు, 12 మంది ఆళ్వార్లు, శ్రీ భక్త ఆంజనేయస్వామివారు, శ్రీ విష్వక్సేనులవారికి, శ్రీ గరుడాళ్వార్‌కు, యాగశాలలోని హోమగుండాలకు, బలిపీఠానికి, ధ్వజస్తంభానికి, విమానగోపురానికి పవిత్రాలు సమర్పించారు.సాయంత్రం 5.30 రాత్రి 7.30 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హరి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పండమేరు పాత బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు బంద్

- బ్రిడ్జికి మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేత
- ప్రత్యామ్నాయంగా పాత బ్రిడ్జికి ఆనుకుని ఉన్న కొత్త బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు కొనసాగింపు
- వాహన చోదకులు సహకరించాలని అనంతపురం డీఎస్పీ విజ్ఞప్తి



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై ఉన్న పండమేరు పాత బ్రిడ్జిను మరమ్మతుల నిమిత్తం వాహనాల రాకపోకలు జరుగకుండా మూసివేశారు. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు నేతృత్వంలో బుధవారం వాహనాలు మళ్లింపు కార్యక్రమం మొదలైంది. డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపిన మేరకు.. కదిరి, ధర్మవరం, రాప్తాడు మార్గాల నుండీ వచ్చే వాహనాలు ఇక నుంచి సదరు పాత బ్రిడ్జి పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జి మీద రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. అనంతపురం నుంచి కదిరి, ధర్మవరం, రాప్తాదుల వైపు వెళ్లే వాహనాలకు, కదిరి, ధర్మవరం, రాప్తాదుల వైపు నుంచి అనంతపురం నగరంలోకి వచ్చే వాహనాల రాకపోకలు పండమేరు కొత్త బ్రిడ్జి మీద సాగించాలి. వాహనాల చోదకులు పోలీసులతో సహకరించి సూచించిన మేరకు ఒకే బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు కొనసాగించాలని డీఎస్పీ కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభ

ప్రజాభూమి, హిందూపురంటౌన్




భూ సర్వే నిర్వహించినప్పుడు నష్టపోయిన రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం హిందూపురం రూరల్ మండలం కిరికెర గ్రామంలో భూ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భూ సమస్యలు ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే వాటిని పూర్తిగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సురేష్, రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కామర్స్ విభాగంలో కటనకల్ శారదకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాభూమి, అనంతపురము



నగరానికి చెందిన సుబ్రహ్మణ్య శాస్త్రి కుమార్తె కె.శారదకు కామర్స్ విభాగంలో కెరీర్ పాయింట్ యూనివర్సిటీ రాజస్థాన్( కోట) పిహెచ్డి డిగ్రీని ప్రధానం చేసింది. ఆమె 'యాన్ ఎనలైటికల్ స్టడీ ఆన్ ఫ్యాక్టర్స్ ఎఫెక్టింగ్ కస్టమర్స్ విత్ రెఫరెన్స్ టు అడాప్షన్ ఆఫ్ మొబైల్ బ్యాంకింగ్' అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ నిర్మలమ్మ పర్యవేక్షణలో పరిశోధనలు గావించారు. ఇందుకు గాను కెరీర్ పాయింట్ యూనివర్సిటీ(కోట) బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ పిహెచ్డిలో డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఈమె భర్త రమేష్ జర్నలిస్టుగా పనిచేస్తూ, భార్య ఉన్నత విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడం అభినందనీయం. ఈ సందర్భంగా ఆమెకు యూనివర్సిటీ అధ్యాపక బృందం, అనంతపురం నగరంలోని పలువురు ముఖ్యులు, సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

## "పల్లె పండుగతో అభివృద్ధి మెండుగా వాడవాడలా పనులు ప్రారంభాలకు శ్రీకారం...

### పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,రామచంద్రాపురం





వైసీపీ చీకటి పాలనతో చితికిపోయిన గ్రామాలలో పల్లె పండుగతో అభివృద్ధి మెండుగా నిర్వహించటానికి కృషి చేస్తున్నమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో" భాగంగా రామచంద్రపురం మండలం, మిట్టకండ్రిగ, కొత్త కండ్రిగ, కుప్పం బాదూరు, రాయల చెరువుపేట, సి. కాలేపల్లి, నెత్త కుప్పం, కొత్తవేపకుప్పం, అనుప్పల్లి,బొప్పరాజు పల్లి గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నాని బుధవారం ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాయల చెరువుకు దిగువ భాగాన పూజలందుకుంటున్న భవాని జలకంఠేశ్వర ఆలయంలో మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూజలు చేశారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మిట్ట కండ్రిగ గ్రామానికి చేరుకున్నారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ జయ జయ నినాదాలతో తమ అభిమాన నాయకుడైన నానికి ఘన స్వాగతం పలికారు. మహిళలు కర్పూర నీరాజనాలతో దిష్టి తీసి గ్రామాలలోకి ఆహ్వానించారు. నాయకులు శాలువాలు కప్పి, గజమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతించారు. అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు,చేసి వీర తిలకం దిద్దారు. దళిత వాడలలో తిష్ట వేసి ఉన్న సమస్యలను పల్లె ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తుల కోరిక మేరకు పలు సమస్యలను పరిశీలించారు. సీసీ డ్రైనేజ్ కాలువలకు భూమి పూజ చేశారు. ప్రతి గ్రామంలోనూ పేరుపేరునా నాయకుల పలకరించి యోగక్షేమాల విచారించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ వారోత్సవాలతో సంక్షేమ బాటకు వాస్తవ కార్యరూపం కల్పిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు నిధులు అందించిన వాటిని గత వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించిందని తెలిపారు. గత దుర్మార్గపు ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా పట్టించుకోకపోవడంతో పలు సమస్యలు ఏర్పడ్డాయని చెప్పారు. పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో గ్రామాల అభివృద్ధిని పరుగులు పెట్టించటానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పంచాయతీరాజ్ శాఖ ను అప్పగించారని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిగా గుర్తించిన పవన్ కళ్యాణ్ పంచాయితీలకు జీవం పోస్తూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో వీధి లైట్లు,తాగునీరు,డ్రైనేజ్ కాలువలు,స్మశానం, కమ్యూనిటీ హాల్,బస్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఎన్నికలవేళ హామీలకు కార్యరూపం:

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యరూపం ఇచ్చి అమలు చేయటానికి వడివడిగా అడుగులు వేస్తున్నారని ఎంయల్‌ఏ నాని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించినట్లుగా 4 వేల రూపాయల పింఛన్ పంపిణీ, మెగా డీఎస్సీ పై సంతకం, లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళి నుండి ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సిక్స్ పథకాల అమలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తాను మీ అందరి వాడని, మీరు చూపిన అభిమానంతో గెలిచానని మీ సమస్యల పరిష్కారానికి అన్నివేళలలో సిద్ధంగా ఉంటానన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన స్థానిక నాయకుల ద్వారా నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి పరిస్కరిస్తాను అని తెలిపారు. ప్రభుత్వం మారినా గత ప్రభుత్వం చేసిన అరాచక పాలనకు సంబంధించిన గాయాలు ఇంకా మానలేదని నేడు ఎన్డీఏ కూటమి పాలన పారదర్శకంగా సాగుతున్నదని నెమ్మది నెమ్మదిగా రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నదని చెప్పారు. అందరం కలిసి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని కోరారు. కోట్ల రూపాయల మౌలిక వసతుల పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, మహిళలు, యువత, అధికారులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు చట్టం అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి,



జిల్లాలో కనీస వేతనాల చట్టం అమలు అయ్యేలా కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్ ఎం ఆర్ / మజ్దూర్ కార్మికుల కనీస వేతనాలు 2024-25 సంవత్సరానికి గాను కమిటీ ఆమోదించిన కనీస వేతనాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను కనీస వేతనాల సవరణకు సంబంధించిన కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరుగగా అందులో కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్ ఎం ఆర్ / మజ్దూర్ కార్మికుల కనీస వేతనాలు అమలు అయ్యేలా అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ స్కిల్డ్ ఎంప్లాయిమెంట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ వేతనం రూ. 538 గా, మున్సిపాలిటీలలో రూ. 621 గా, మునిసిపల్ కార్పొరేషన్ లలో రూ.677 గా వేతనాలుగా, సెమీ స్కిల్డ్ ఎంప్లాయిమెంట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ వేతనం రూ. 565 గా, మున్సిపాలిటీలలో రూ. 652 గా, మునిసిపల్ కార్పొరేషన్ లలో రూ.712 గా వేతనాలుగా, స్కిల్డ్ ఎంప్లాయిమెంట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ వేతనం రూ. 594 గా, మున్సిపాలిటీలలో రూ. 685 గా, మునిసిపల్ కార్పొరేషన్ లలో రూ.749 గా వేతనాలుగా ఏప్రిల్ 1, 2024 నుండి తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్ ఎం ఆర్ / మజ్దూర్ కార్మికుల కనీస వేతనాలు అమలు అవుతాయని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ ఓంకార్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ చిన్న లాలప్ప, ఆర్డీఓ లు రాంమోహన్, కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ వి ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో కె.కొత్తపేట గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం..!

ప్రజా భూమి, చంద్రగిరి:





తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో 9వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మూడో రోజు అయిన బుధవారం కె.కొత్తపేట గ్రామంలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని నిర్వహించారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం అక్టోబర్ 29వ తేదీ ముగినున్నాయి.టీటీడీ ఈవో జె.శ్యామలరావు, జేఈవో గౌతమి ఆదేశాల మేరకు ఆయుర్వేద డాక్టర్లు, పారా ముడికల్ సిబ్బంది కె.కొత్తపేట గ్రామంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆయుర్వేదంపై గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా మందుల పంపిణీ తో పాటు ఆరోగ్య సూత్రాలు, వాటి గురించి అవగాహన, నిత్యజీవితంలో అనుసరించడం ద్వారా కలిగే ఉప యోగాలు, వ్యాధుల నివారణ తదితర అంశాలపై కళాశాల వైద్య నిపుణులు వివరించారు. ఐ సపోర్టు ఆయుర్వేద, క్యూర్ కోడ్ ద్వారా ఆయుర్వేదాన్ని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కళాశాల మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రేణు దీక్షిత్ మాట్లాడుతూ, 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని "గ్లోబల్ హెల్త్ కోసం ఆయుర్వేద ఆవిష్కరణ" గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. స్త్రీలకు ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య సంక్షేమం, జీవన శైలి, పంచకర్మ చికిత్సలు, విభిన్న వయసులకు అనుగుణంగా స్త్రీల పోషణ, తదితర అంశాలపై అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచకర్మ విభాగాధిపతి డా.హర్షవర్ధన్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు రామనాథం నాయుడు, క్రిష్ణమ నాయుడు, భాస్కర్ నాయుడు, ఇతర వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సాంప్రదాయాన్ని ఆదరించాలి

ప్రజాభూమి,రామచంద్రాపురం



విద్యార్థులు చదువుతో పాటు సాంప్రదాయాన్ని ఆదరించాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్ టి యు నాయకులు గాజుల నాగేశ్వరరావు అన్నారు. రామచంద్రపురం మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తిరుపతి మహతీ ఆడిటోరియంలో భారతీయ కళాఉత్సవం కార్యక్రమంలో వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటి ప్రశంసాపత్రాలు, పథకాలు అందుకున్నారు.ఉత్తమంగా రాణించిన విద్యార్థులను పాఠశాలలో బుధవారం అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మన సంప్రదాయాలను ఆచరించి భవిష్యత్తు తరాలవారికి అందించాలని చెప్పారు. క్రమశిక్షణ కలిగి విద్యతో పాటు సంప్రదాయం, సంస్కృతి విషయాలలో కూడా ప్రతిభ చాటాలన్నారు. వివిధ అంశాలలో దాన సంపాదన భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు జయశ్రీ, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కామేశ్వరి,హిందీ పండితులు,శివకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించిన ఎమ్ఎల్ఏ జెసి అష్మిత్ రెడ్డి

ప్రజాభూమి,తాడిపత్రి:



పెద్ద వడుగూరు మండలంలోని కొండూరు, వీరన్నపల్లి, కొట్టాలపల్లి గ్రామాల నందు పల్లె పండుగలు కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజక వర్గం అభివృద్దే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి డ్రైనేజి సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల సచివాలయ అధికారులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి చొరవతో తీరిన వాకర్స్ కష్టాలు



ప్రజాభూమి పోరుమామిళ్ళ : పోరుమామిళ్ల జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో కంపచెట్లు, ఇతర పిచ్చి మొక్కలు పెరగడంతో వాకింగ్ కోసం వచ్చే పోరుమామిళ్ల, రంగసముద్రం వాసులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని వాకర్స్ తో పాటు కళాశాల విద్యార్థులు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి రాజీవ్ రెడ్డిల దృష్టికి తీసుకువచ్చారు.వారు స్పందించి గ్రౌండ్ లోని కంపచెట్లను వార్డు మెంబర్ మోపురి వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బందితో యంత్రాలతో తొలగించారు. తొలగించడంతో పాటు వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టి వాకింగ్కు ఇబ్బంది లేకుండా చేశారు. దీనిపై వాకర్స్, కళాశాల విద్యార్థులు, సిబ్బంది రంగసముద్రం పంచాయతీ కార్యవర్గం, అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.

## పేరుకే మరుగుదొడ్లు తెరిచేది ఎప్పుడో



ప్రజాభూమి ఒంటిమిట్ట: సిద్ధవటం మట్టి రాజుల కోట వద్ద పర్యాటకుల సౌకర్యార్థం పురాతత్వ సర్వేక్షణ శాఖ ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొందని కోట సందర్శనకు వచ్చే పర్యాటకులు వాపోతున్నారు. మండలకేంద్రమైన సిద్ధవటం మట్లి రాజుల కోట ముఖ ద్వారం వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల కోసం పురాతత్వ సర్వేక్షణ అధికారులు మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. అయితే మరుగుదొడ్లకు ఎప్పుడు తాళం పడి ఉంటుందో, ఎప్పుడు మూసి వేస్తారో కూడా తెలియని దుస్థితి నెలకొంది. అలాంటప్పుడు పేరుకే మరుగుదొడ్లు ఏర్పాటు చేశారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరుగుదొడ్లు శుభ్రం చేసేందుకు, మరుగుదొడ్లు తెరిచి ఉంచేందుకు సిబ్బందిని ఏర్పాటు చేసిన పురావస్తు శాఖ అధికారులు అవి ఎప్పుడు మూసి ఉన్న జీతం ఎందుకు చెల్లిస్తున్నారని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. మరి పురాతత్వ శాఖ అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి మరి.

## టిడిపి అధికారంలోకి వస్తే పాడ కొనసాగిస్తామన్నారు,పాడా ఎక్కడ

### విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టండి : మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



ప్రజాభూమి పులివెందుల టౌన్ ఎన్నికలకు ముందు టిడిపి అధికారంలోకి వస్తే పులివెందులలో పాడాను కొనసాగిస్తామని టిడిపి నాయకులు చెప్పడం జరిగిందని పాడా ఇప్పుడు ఎక్కడ అని,పులివెందులలో అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్ లు మండిపడ్డారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో వివిధ అభివృద్ధి పనుల్లో వందల కోట్లు ఖర్చుపెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించడం పద్ధతి కాదన్నారు. పులివెందులను ఎవరు అభివృద్ధి చేశారు అన్నది ప్రజలకు తెలుసునని టిడిపి ప్రభుత్వం వల్లే పులివెందుల అభివృద్ధికి రావాల్సిన నిధులు 200 కోట్లు వెనక్కి వెళ్లాయి అన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆ నిధులను వెనక్కి తెప్పించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అభివృద్ధికి డబ్బులు తేవడం చేతకాదు గాని ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికే అనర్హుడని ఆయన దజ్వమెత్తారు. నిధులు తేవడానికి సత్తా లేనప్పుడు విమర్శలు చేయడం మానుకుంటే మీ ఎమ్మెల్సీ పదవికి గౌరవం ఉంటుందన్నారు. ఒక్కసారి కౌన్సిల్ మీటింగ్కు హాజరై పులివెందులలో జరిగిన అభివృద్ధి పనులపై చర్చించు కో వచ్చు అన్నారు.ఆఖరికి 15 ఫైనాన్స నిధులను కూడా వెనక్కి కట్టమని ప్రభుత్వం పంపించిన కాగితాలను చూస్తే సిగ్గుచేటు అనిపిస్తుంది మీ ప్రభుత్వానికి అన్నారు. అలాగే పులివెందులలో వీధిలైట్లు వెలగడం లేదని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సుద్దా అబద్దాలు చెబుతూ ఉంటే నవ్వొస్తుందని వారన్నారు. రింగ్ రోడ్లలో వీధిలైట్లు వెలగకపోతే ఆర్ అండ్ బి అధికారులదేబాధ్యతని ఆ మాత్రం తెలియని ఎమ్మెల్సీ పదవి మీకెందుకని ఆయన విమర్శించారు. ఇలా ప్రతిసారి ఏది నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్ముతారని బ్రమలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఉన్నారన్నారు. మీకు తెలియకపోతే మున్సిపల్ ఆఫీస్ కి వస్తే అన్ని విషయాలు వివరంగా మీకు తెలియజేస్తామన్నారు. రాంగోపాల్ రెడ్డికి కౌన్సిల్ బాడీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కౌన్సిలర్లు కరోనా టైములో సొంత నిధులతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం మీకు కనిపించలేదా అన్నారు. కరోనా టైములో మీరు ఇంటి నుండి బయటకు కూడా రాలేదని వారన్నారు. అలాగే మెడికల్ కాలేజ్ గురించి కూడా శుద్ధ అబద్ధాలు ఆడుతున్నాడని వారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీకి ప్రథమ సంవత్సరానికి సంబంధించిన అన్ని ఎక్విప్మెంట్స్ సిద్ధం చేసే కాలేజీ ప్రారంభించడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం దృష్టిలో పెట్టుకుని మెడికల్ కాలేజ్ కట్టడం జరిగిందన్నారు. కానీ అది కొంతవరకు ఇంకొంత నిధులు ఇస్తే పూర్తవుతుందన్నారు. చేతనైతే నిధులు తెప్పించి మెడికల్ కాలేజీని పూర్తి చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీ సంబంధించి వివిధ పన్నుల రూపంలో డబ్బులు ప్రభుత్వానికి జమ చేస్తున్నామని మున్సిపాలిటీ కి కావాల్సిన నిధులు తెప్పించే చిత్తశుద్ధి మీకు ఉండాలన్నారు. ఇకనైనా చేతకాని మాటలు మానుకొని మీ అధిష్టానం దగ్గర అభివృద్ధికి కావలసిన నిధులు వెంటనే తెప్పించాలన్నారు. అలాగే బిజెపి నాయకులు కూడా రాంగోపాల్ రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మి విమర్శించడం తగదన్నారు. కూటమి ప్రభుత్వములో డబ్బులు తెప్పించి అభివృద్ధి కి సకరించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## డెంగు విష జ్వరాలతో ప్రబలుతున్న కాలనీను సందర్శించిన. ఎంపీడీవో

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక పంచాయతీ పరిధిలో ఉన్న డెంగు విష జ్వరాలు విస్తరిస్తున్న ఎస్వీ గారి కాలనీ, ఎల్ ఎం కాంపౌండ్ లలోబుధవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వీధి వీధిలో పరిశీలిస్తూ ఎస్ వి గిరి కాలనీ లో పరిశీలిస్తున్న సమయంలో మహిళలు కాలనీలో ఎక్కువగా పందులు సంచరిస్తున్నాయని, కాలనీ అతి సమీపంలో ఉన్న కాలవలో ఉన్న మురుగునీరు దుర్గంధంతో భరించలేకున్నామని ఆయనకు వినతిపత్రం ద్వారా తెలిపారు. అంతకు ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మెడికల్ క్యాంపు కాలనీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, పంచాయతి అధికారులు ఆశా వర్కర్లు పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిందితుడు విగ్నేష్‌ని కఠినంగా శిక్షించాలి: మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల: గత నాలుగు రోజుల క్రితంబద్వేల్ పట్టణంలో దస్తగిరిమ్మ అనే ఇంటర్ విద్యార్థినిపై విగ్నేష్ అనే అబ్బాయి నమ్మించి మోసం చేసి బద్వేల్ ప్లైవుడ్ ఫ్యాక్టరీ సమీపంలో అత్యాచారము చేసి పెట్రోల్ పోసి తగలబెట్టడం సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల నుండి రాష్ట్రంలో 74 మంది మహిళలు బాలికలపై అత్యాచారాలు హత్యలు మానభంగాలు అధికం కావడం జరిగింది అని గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిశా చట్టాన్ని తీసుకువచ్చి ఎక్కడైనా మహిళలకు బాలికలకు పై జరిగే దౌర్జన్యాలలో వెంటనే పోలీసులు ఐదు నిమిషాల్లోనే చేదించే వారిని కానీ ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తరువాత దిశ చట్టాన్ని రద్దు చేయడం జరిగిం దని అన్నారు ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు జరిపి వారిపై కఠిన చర్యలు కఠిన చట్టాలను తీసుకువచ్చి ఆరు నెలల్లోనే దోషులపై శిక్షపడేలా చేయాలని ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని. అమెరికా లోని ఇండియానా ఇండియానా నుండి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించే దానికి రావడం జరుగుతున్నదని బాధిత కుటుంబానికి 50 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిం చాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని దస్తగిరిమ్మ చదువులు స్కూల్లో ఫస్ట్ కాలేజీలో ఫస్ట్ రావడం ఇలా మరణించడం వారి కుటుంబానికి తీరని లోటుచాలా బాధాకరమని. ఇలాంటి సంఘటనలు జరగ కుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజలు నివాస ప్రాంతం, పాఠశాల వద్ద తిరుమల వైన్ షాప్,ఎత్తివేయాలి

### సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా!



ప్రజా భూమి ఒంటిమిట్ట: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఒంటెద్దు సిద్దయ్య కాంప్లెక్స్ వద్ద తిరుమల వైన్ షాప్ పెట్టొద్దని, నివాస ప్రాంత ప్రజలు, కాలేజీ విద్యార్థులు స్థానిక మహిళలు కలిసి సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, ఆధ్వర్యంలో షాపు వద్ద నిరసన వ్యక్తం చేసి, మూసి వేయడం జరిగినది. షాపు యజమానులతో, వాగ్వాదం జరిగింది. అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా ఎక్సైజ్ ఆపిస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, 100 మీటర్ల దూరం కూడా లేదని, ఈ ప్రాంతం దారి నుండే, సాయి డిగ్రీ కాలేజీ, ఎస్వీ జూనియర్ కాలేజీ, విద్యార్థులు పోవడం వలన, తాగుబోతుల వలన, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల్లో, తాగి పొర్లాడడం, డోర్లు కొట్టడం, అల్లర్లు చేయడం, విద్యార్థుల వెంటబడి వేధించడం,వలన అశాంతిని, మహిళలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్సైజ్ ఆఫీస్ వద్ద , ధర్నా నిర్వహించారు.తక్షణం మద్య షాపును తొలగించాలని ఎక్సైజ్ సిఐ మేడం గారికి, సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. వారి స్పందిస్తూ, అక్కడ తాత్కాలికంగా షాపు ఏర్పాటు చేశామని, పది రోజులు తర్వాత తొలగిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు, 500 మీటర్లు లేదని, 100 మీటర్లే లోపల ఉందని అంగీకరించారు . కోడూరులో, 11 షాపులు వస్తే, రెండు షాపులు మాత్రమే, అర్హతమైన అన్నారు.చట్టపకారం అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, అరిగెల గోవింద్, స్థానిక నివాసి, జనసేన నాయకులు ముత్యాల కిషోర్, జి.సాయి, నాగయ్య, అమరు, డిగ్రీ కాలేజీ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసుల అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### పోలీసు వ్యవస్థ పై విద్యార్థి దశ నుండి అవగాహన తప్పనిసరి

### ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్



ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలం కొత్త మాదారం జడ్పీ హైస్కూల్లో బుధవారం నాడు శాంతి భద్రత పరిరక్షణలో అమరులైన పోలీసులకు జోహార్లు తెలుపుతూ అక్టోబర్ 21 పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకునేందుకు గల కారణాలను ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్ వివరించారు ప్రతి విద్యార్థి పోలీస్ యూనిఫామ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు 1959 అక్టోబర్ 21 లడాక్ సరిహద్దుల్లో కాపలాగా ఉన్న పది మంది సీఆర్పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో విరోచితంగా పోరాడి తమ ప్రాణాలను అర్పించుకున్నారు అమరవీరుల ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి మరియు యూనిఫామ్ ధరించి దేశానికి సేవ చేసే ప్రతి పోలీస్ వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవంగా జరుపుకుంటున్నారు అని అన్నారు విద్యార్థులు హై స్కూల్ దశ నుండే సామాజిక స్పృహ కలిగి ఉండాలని ప్రజలకు సేవ చేసే సద్గుణాన్ని అలవర్చుకోవాలని ఎస్సై శివప్రసాద్ అన్నారు విద్యతోపాటు స్కూల్ పరిసరాలలో యు టీజింగ్ చేసే వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే పోలీసులకు సమాచారం చరవేసేందుకు 112 నెంబర్ ద్వారా సమాచారం అందజేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొత్త మాధవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరి - పులివెందుల రహదారిలో లోయలో పడ్డ పల్లె వెలుగు ఆర్టీసీ బస్

## 20 మందికి గాయాలు ఇరువురికి తీవ్ర గాయాలు

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్సీ, చైర్మన్ లు

ప్రజాభూమి, పులివెందుల



కదిరి నుంచి పులివెందులకు వస్తున్న ఆర్టిసి బస్సు పులివెందుల డంపింగ్ యార్డ్ సమీపంలో ఎదురు గా వస్తున్న లారీలు తప్పించపోయి 20 అడుగుల లోయలో పడిపోవడంతో 20 మందికి గాయాలయ్యాయి.స్థానికుల కథనం మేరకు కదిరి నుంచి పులివెందులకు వస్తున్న ఏపీ 39 యు ఎఫ్ 91 91 నెంబర్ గల పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు పులివెందు ల డంపింగ్ యార్డ్ సమీపంలోకి రాగానే పులివెందు ల నుంచి కదిరి వైపు వెళ్తున్న లారీని తప్పించపో యి అదుపుతప్పి లోయలో పడిపోయింది.ఈ ప్రమాదం లో దాదాపు 20 అడుగుల లోతులో ఉన్న లోయలో బస్సు పడడంతో 20 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి, వెంటనే స్థానికులు 108 సమాచారం అందించి గాయపడిన క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు చికిత్స అనంతరం థామస్ రెడ్డి, మరో మహిళ ను మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించారు 20 అడుగుల లోయలో పడిన ఆర్టీసీ బస్సులో ఎటువంటి ప్రాణహాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు ఈ విషయం తెలుసుకుంటున్న డిఎస్పి మురళి నాయక్, సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి లు సంఘటనా స్థలానికి చేరుకొని పరి శీలించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు.

## ఉబికి వస్తున్న పాతాళ గంగా



ప్రజాభూమి,మడకశిర రొళ్ల మండలం ఎం.రాయపురం గొల్లట్టి గ్రామానికి చెందిన రామన్న అను రైతు పొలంలో బోరు బావి నుండి పాతాళ గంగ ఉబికి వస్తోంది.ఇటీవల కురుస్తున్న భారీ వర్షానికి వాగులు,వంకలు ,కుంటలు, చెక్ డ్యాములు, చెరువుల నిండి పొంగిపొర్లుతున్నాయి, ఫలితంగా బోరు నుంచి నిరు బయటకు వెదజల్లుతోంది.ఈ దృశ్యాన్ని వీక్షించుటకు చుట్టుపక్కల ప్రజల తండోపతండాలుగా వచ్చి తిలకిస్తున్నారు.

## వైయస్సార్ మానస పుత్రిక ఫీజు రీయింబర్స్మెంట్ పథకం



ప్రజాభూమి పులివెందుల టౌన్ వైయస్సార్ మానస పుత్రిక ఫీజు రియంబర్స్మెంట్ పథకమని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ
మహానేత హయాంలో, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక పథకం, పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మంది ఇంజనీర్లను, డాక్టర్లను తయారు చేసిన గొప్ప పథకం. ఫీజు రీయింబర్స్మెంట్ పథకమన్నారు. నాడు ఈపథకాన్ని వైయస్సార్ అద్భుతంగా అమలు చేస్తే సొంత కొడుకై ఉండి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో పథకాన్ని నీరు గార్చారు అన్నారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు అన్నారు. బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడారు అన్నారు. తల్లిదండ్రులను మనోవేదనకు గురి చేశారు అన్నారు. దోచుకొని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమం మీద పెట్టలేదు అన్నారు. వైయస్సార్ తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీనీ వ్యతిరేకిస్తేఅదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు. బీజేపీతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగిన మోడీ వారసుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అలాంటి వాళ్లకు వైయస్సార్ ఆశయాలు గుర్తుకు ఎలా ఉంటాయని ఆయన అన్నారు. ఆయన ఆశయాలకు వారసులు అవుతారనడం పొరపాటు అన్నారు. నాడు వైసిపి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేయాలని చూస్తేనేడు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అన్నారు. వైసీపీ చేసింది మహా పాపమైతే కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపం అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో నారా చంద్ర బాబు నాయుడు డిమాండ్ చేస్తున్నాం. బకాయిలు ఎవరు పెండింగ్ పెట్టినా, అవి రిలీజ్ చేసే బాధ్యత ఇప్పుడు మీ ప్రభుత్వం పై ఉంది అన్నారు. వెంటనే నిధులు విడుదల చేయాలని, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నా అన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న 40 కుటుంబాలు



ప్రజాభూమి,మడకశిర: మడకశిర మండలం గౌడన హళ్లి పంచాయతీ తురకవాండ్ల పల్లి వైసిపి పార్టీకి చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పే స్వామి సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. బుడ్డప్ప , జయరామప్ప ,ఫక్రుద్దీన్, సోమశేఖర్ ,రామాంజనేయులు, ఆంజనేయులు ,చిత్ర శేఖర్, హనుమంత రాయప్ప ,తిప్పేస్వామి తదితర 40 కుటుంబాలను ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ పార్టీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు.

## జగన్మోహన్ రెడ్డి వేంపల్లి లో పర్యటించండి

### - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రెండు రోజుల పులివెందుల పర్యటనలో భాగంగా మీ సొంత నియోజకవర్గంలోని వేంపల్లిలో కూడా పర్యటించాలని టిడిపి వేంపల్లి మండల కన్వీనర్ రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. ఎందుకంటే ఐదు సంవత్సరాల జగన్ పరిపాలనలో సొంత నియోజకవర్గం పులివెందులను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని ప్రగల్ బాలు పలికారని చెప్పారు. అయితే సొంత నియోజకవర్గంలోని వేంపల్లిలో రోడ్ల పరిస్థితి, 14 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూల్ భవనాల పరిస్థితి, 2 కోట్లతో నిర్మించిన పార్కు పరిస్థితి, ఐదు మండలాలకు అణువుగా ఉన్న వేంపల్లి ప్రభుత్వాసుపత్రి పరిస్థితి, నాసిరకంగా నిర్మించిన ఫైర్ స్టేషన్ భవనాలను చూడడానికి రావాలని రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. ఇష్టానుసారంగా రోడ్డు వైరింగ్ పనులు మొదలుపెట్టి, ప్రజలను, వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. వేంపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్లతో పాటు ప్రతి సందులో అండర్ డ్రైనేజీ పేరుతో రోడ్లను మొత్తం నాశనం చేశారన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పెద్ద పెద్ద గుంతలు పడి నడవడానికి కూడా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఒక్కసారి జగన్ మోహన్ రెడ్డి గారు రెండు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా వేంపల్లి పట్టణంలో కూడా పర్యటిస్తే ఇక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు ఏంటో తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రముఖ కథానాయకుడు ప్రభాస్ జన్మదిన వేడుకలు బుధవారం హిందూపురంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభాస్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్వి థియేటర్ లో ప్రత్యేక షో ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి చిందులు తొక్కారు. అనంతరం అభిమాన సంఘం ప్రతినిధులు రక్తదానం చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ టౌన్ వైడ్ అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి, ప్రతినిధులు నవీన్, లక్ష్మణ్, సాయి, మంజునాథ్, రాకేష్, రెడ్డి, తేజ, లేపాక్షి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి కన్వీనర్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు లేపాక్షి చేరుకుని అతనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వందలాదిమంది జయప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో జయప్పను సత్కరించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జయప్ప కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, మారుతి ప్రసాద్, అశ్వర్థ నారాయణ, నరసింహులు, సర్పంచులు రామచంద్రారెడ్డి, సిద్ధార్థ ల తో పాటు పలువురు ఉన్నారు.

## పెండింగ్ రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

**-ఈ నెల 28, 29, 30 తేదీల్లో మండల కేంద్రాల్లో ధర్నా, నవంబర్ 6న కలెక్టరేట్ వద్ద ధర్నా**

**- ధర్నాలను విజయవంతం చేయండి -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్**

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం నగరంలో గనే నాయక్ భవన్ లో ఎస్ఎఫ్ఐ ముఖ్య జిల్లా నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్, బి-ఫార్మసీ వంటి ఉన్నత విద్యకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దాదాపు రూ. 3,480 కోట్ల రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు సిద్దు, ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఘనే నాయక్ భవన్ లో ఎస్ఎఫ్ఐ ముఖ్య జిల్లా నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియింబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినా, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. ఇప్పటి 2024-2025 విద్యా సంవత్సరం ప్రారంభమైనదని, 1, 3, 5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కులర్ వచ్చిందని, ఇప్పటికీ కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తుందని, అయితే ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదని, డబ్బు కట్టాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ సమస్యలపై ఈ నెల 28, 29, 30 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా మండల ఎమ్మార్వో కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందని , అదేవిధంగా నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ పేరుతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. కాగా, పేద మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసిందని, నూతన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలనే అంశంపై చర్చించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వై.టి.సి.రమేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకటేష్, తరిమల గిరి, సింగనమల సూర్య ప్రకాష్, శివ, భీమేష్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తాం.

**మండల టిడిపి కన్వీనర్ జయప్ప.**

**ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మాజీ ఎంపీపీ 50, 116ఆర్థిక సహకారం అందజేత.**

ప్రజా భూమి ,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి జర్నలిస్టులు పలు ప్రయత్నాలు చేశారు. ఈ ఏడాది ప్రజా ప్రతినిధులు సహకారంతో ప్రెస్ క్లబ్ కు అవసరమైన స్థల సేకరణతో పాటు నిర్మాణ పనులను కూడా ప్రారంభించేందుకు మండల జర్నలిస్టుల సంఘం ప్రయత్నాలు ప్రారంభించింది. అందులో భాగంగా జర్నలిస్టులు మండల టిడిపి కన్వీనర్ జయప్పను కలసి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ విషయాలపై చర్చించారు. అందుకు స్పందించిన జయప్ప ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు పూర్తి సహకారాన్ని అందజేస్తానని వాగ్దానం చేశారు. అదేవిధంగా లేపాక్షి మండల మాజీ మండల అధ్యక్షులు ఆనంద్ కుమార్ ను జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ విషయంపై కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతుగా 50,116 రూపాయలను ఆర్థిక సహకారం అందించారు. అవసరాన్ని బట్టి మరింత సహకారాన్ని అందజేస్తానని జర్నలిస్టులకు తెలిపారు.

## అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ..పక్కా భవనాలు లేక ఇబ్బందులు

ప్రజాభూమి మడకశిర

అద్దె భవనాలు అరకొర సౌకర్యాలు ..ఇరుకు గదులు.. ఆటస్థలాలు కరువు.. ఇటువంటి అసౌకర్యాల నడుమ రొళ్ల మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. సొంత భవనాలు లేకపోవడం.. ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా కట్టేందుకు స్థలాలు లేకపోవడంతో నిర్మా ణాలకు మోక్షం లభించడం లేదు. అద్దె భవనాల్లో సరైన సదు పాయాలు లేకపోవడంతో పిల్లలు,గర్భిణులు, బాలింతలు అసౌకర్యానికి గురవుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంతభవనాలు లేక పోవడంతో అరకొరసౌ కర్యాల నడుమ కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్ల కేంద్రాలను నిర్వహించడం వల్ల తమపిల్లలకు ఇక్కడ అనుకూలంగా ఉండడం లేదంటూ వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో చాలామంది పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపించడం లేదు. రొళ్ల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని ప్రాథమికపాఠశాలల్లో ఒక గది తీసుకొని కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో అద్దె భవనాల్లో అసౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే రొళ్ల మండలం ఎం.రాయపురం గ్రామంలో వర్షం వస్తే చాలు తట్ట బుట్ట సర్దుకొని వేరే భవనాన్ని చూసుకోవలసి వస్తుందని పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి ఆయాలు వాపోతున్నారు. వర్షం వస్తే చాలు



నివాస ఇంటిలో అంగన్వాడి నిర్వహణ నిర్వహిస్తున్నారు. ఈ భవనం కు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పూర్తిగా దెబ్బతిని చిన్నపాటి వర్షానికి తడిసి ముద్దవుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పిల్లలకు సంబంధించిన క్రీడా సామాగ్రి ఇతర రిజిస్టర్లు పూర్తిగా నానిపోయినట్లు గ్రామస్తులు వాపోయారు. ఇదే విషయం పలుమార్లు అధికారుల దృష్టికి తెలిపిన స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మండల వ్యాప్తంగా పలు అంగన్వాడీ భవనాలకు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో అటు అంగన్వాడి కార్యకర్తలు ఇటు పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్త్రీ, శిశుసంక్షేమ శాఖ ద్వారా గర్భిణులు, బాలింతలు,చిన్న పిల్లల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నప్పటికీ వాటిని అందించే కేంద్రాల్లో మాత్రం సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు చదువు చెప్పడం, ఆటలు ఆడించడం, నిద్రపుచ్చడం వంటివి చేయాల్సి ఉంటుంది. అయితే అద్దె భవనాల్లోనే అత్యధిక కేంద్రాలు ఉండడంతో కేంద్రాల నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని పలువురు అంగన్వాడి కార్యకర్తలు పేర్కొంటున్నారు. అద్దె భవనాల్లో నిర్వహించే కేంద్రాలకు భవనం చుట్టు పక్కల ఖాళీ ప్రదేశం లేకపోవడం,చిన్నచిన్న ఇరుకు గదులు కావడంతో పిల్లలు ఉండలేని పరిస్థితి నెలకొంది. అద్దె భవనాలు కావడంతో అంగన్వాడీ కేంద్రాల్లో మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఉంది. నీటి వసతిలేక ఆయాలు కేంద్రం నుంచి బయటకు వెళ్లి తేవాల్సి వస్తోంది. పట్టణప్రాంతాల్లో రెండు మూడు రోజుల కోసారి నీటిని పట్టుకొని నిలువ ఉంచుకొని వాడుకోవాల్సి వస్తోందని ఆయాలు వాపోతున్నారు. భవనాలు మంజూరైనా మోక్షం లేదు అద్దె భవనాల్లో నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం.. శాఖ భవనాలు మంజూరు చేసినప్పటికీ వాటిని నిర్మించేందుకు మోక్షం కలగడం లేదు. ప్రతీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించాలని, ఆవరణలోనే కేంద్రం భవనాన్ని నిర్మించాలని స్త్రీ,శిశుసంక్షేమ శాఖ నిర్ణయించింది. ప్రభుత్వం సైతం ప్రాథమిక పాఠశాలల్లోనే అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని సూచించిన క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నంగా అంగన్వాడీలు దర్శనమిస్తున్నాయి.

## సామూహిక అత్యాచార ఘటనలో మరో నిందితుడు అరెస్ట్

**-బాధితులు ధైర్యంగా ముందుకు వస్తే న్యాయం చేస్తాం**

**-జిల్లా ఎస్పీ వి.రత్న**

ప్రజాభూమి,హిందూపురం టౌన్

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన సామూహిక అత్యాచార ఘటనలో పరారీలో ఉన్న మరో నిందితుడైన చాకలి శ్రీనివాసులు ను అరెస్టు చేసినట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక నుండి 10 కోసం వలస వచ్చిన కుటుంబం చిలమత్తూరు ఓ పేపర్ మిల్లులో వాచ్ మెన్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి దొంగతనానికి వచ్చిన దుండగులు అక్కడ నివాసం ఉంటున్న అత్తా కోడలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన నేపథ్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 48 గంటల్లో ఐదు మంది



నిందితులను అరెస్టు చేయడం జరిగిం దన్నారు. ఈ సంఘ టనలో రెండవ ఉన్న చాకలి శ్రీనివాసులు పరారీ లో ఉండగా డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు చాకలి శ్రీనివాసులు ను పూలకుంట సమీపంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. చాకలి శ్రీనివాసులు ఏ శ్రీనాథ్, ఈ కేసుతో పాటు హిందూపురం రూరల్ పోలీసు స్టేషన్ కు సంబంధించిన దోపిడీ కేసు, హిందూపురం వన్ టౌన్ పోలీసు స్టేషన్ కు చెందిన అక్రమ కర్ణాటక మద్యం రవాణా కేసులలో నిందితుడిగా ఉన్నాడన్నారు. ఇతను అత్యాచారం, ఇతను అత్యాచారం,దొంగతనం కేసుల్లో కూడా నేరస్తుడని చెప్పారు.

**బాధితులు నిర్భయంగా ముందుకు వస్తే న్యాయం చేస్తాం**

అత్యాచార ఘటన నిందితుల నుంచి ఎవరైనా ప్రత్యక్షంగా అన్యాయానికి గురై ఉంటే జిల్లా పోలీసులకు నిందితులపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తే వారికి తగు న్యాయం చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, హిందూపురం డి.ఎస్.పి కె.వి మహేష్ తెలిపారు. హిందూపురం ప్రాంతంలోని బిట్స్ కాలేజీ, ఇందిరమ్మ కాలనీ, గుడ్డం బ్రిడ్జి, గుడ్డం చెరువు, కనుమ, చిలమత్తూరు, లయోలా కాలేజీ, రైల్వే ట్రాక్ హిందూపురం, టేకులోడు, ఆటోనగర్ ప్రాంతాలలో గతంలో ఈ నిందితులు నేరాలకు పాల్పడుతూ ఆ ప్రాంతాలలో వెళ్లే వారిని బెదిరించిఅక్రమంగా డబ్బులు వసూలు చేయడంతో పాటు పలు నేరాలకు పాల్పడ్డారని, ఇలాంటి సంఘటనలో ఎవరైనా బాధితులు ఉంటే పోలీసులను సంప్రదిస్తే న్యాయం చేస్తామన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి అధికారులు ,సర్పంచులు సంయుక్త కృషి చేయాలి.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

ప్రజాభూమి, లేపాక్షి

మండల పరిధిలోని పంచాయితీ గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ,సర్పంచులకు ఎంపీపీ వెంకటరత్నమ్మ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఎంపీపీ వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,అధికారులు సర్పంచుల సంయుక్త కృషితో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో మండల పరిధిలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి మాట్లాడుతూ, కొండూరు రహదారిలోని ఆర్చి గేటు నుండి జాతీయ రహదారి వరకు ఎస్ఆర్సి కంపెనీకి చెందిన టిప్పర్లు అధికంగా వెళ్లడంతో పూర్తిగా గుంతలు పడి ద్విచక్ర వాహనదారులు, వాహనాలు వెళ్లేందుకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వెంటనే ఆ రహదారిని నూతనంగా నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. అదేవిధంగా మండల కేంద్రమైన లేపాక్షిలో అన్ని వర్గాల వారికి స్మశాన వాటికలు ఉన్నాయని, రెడ్డి సామాజిక వర్గానికి



స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని వారంలో స్మశాన వాటిక మంజూరు చేయకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని సంబంధిత అధికారులకు సూచించారు. ఎవరైనా రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు మృతి చెందితే రెవెన్యూ కార్యాలయానికి మృతదేహాన్ని తీసుకువస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం మైనర్ ఇరిగేషన్ డి ఈ రమణారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని చెరువులు ఎక్కడ లీకేజీ ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పూలమతి సర్పంచ్ అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ, పులమతి చెరువు మరవలో నీరు లీకేజీ అవుతోందని వెంటనే ఆ లీకేజీని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే మైనర్ ఇరిగేషన్ డి ఈ రమణారెడ్డి మాట్లాడుతూ, చెరువుల లీకేజీల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పులమతి చెరువులో నీరు లీకేజీ ప్రదేశాన్ని పరిశీలించి వాటిని త్వరితగతిన మూసి వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖ అధికారి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం మండలంలో రెండు వేల ఎకరాల్లో మల్బరీ సాగు జరుగుతుందన్నారు. ఈ ఏడాది మండలంలో 310 ఎకరాల్లో మల్బరీ సాగును పెంచేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గతంలో కంటే మల్బరీ షెడ్డు కు 35 వేల రూపాయలు అధికంగా సబ్సిడీ రూపంగా వస్తుందన్నారు. ప్రతి రైతు మల్బరీ సాగు కు ఐదు ఎకరాల వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. లేపాక్షి పీహెచ్సీ వైద్యాధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వం 19 సంవత్సరాల వయస్సు ఉన్న చెవిటి వారికి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన సామగ్రిని కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 250 మంది గర్భవతులకు లేపాక్షి వీరభద్రయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ భోజన సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా లేపాక్షికి సమీపంలోని సర్ డెనిమ్ కర్మగార యాజమాన్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నచిన్న మరమ్మతులకు ఆర్థిక సహకార మంద చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ భాష, ఆర్ ఐ ప్రమీల, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రమణ్యం లతోపాటు సర్పంచులు ఆదినారాయణ, అశ్వర్థ నారాయణ, ఎంపీటీసీలు, మండల పరిధిలోని అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టం వస్తే ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలిగించాం : ఎమ్మెల్యే సునీత

**- వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ**

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ముఖ్యులు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచింది. బుధవారం సాయంత్రం అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామం వద్దనున్న ఇందిరమ్మ కాలనీలో వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని పలు కాలనీలు వరద నీటిలో మునిగాయి. విషయం తెలుసుకున్న కలెక్టర్, ఎస్పీ, జేసి, పరిటాల సునీత కాలనీలలో పర్యటించి బాధితులను పరామర్శించి, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరద బాధితుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఒక్కో కుటుంబానికి బియ్యం 25 కిలోలు, కంది బేడలు 1కిలో, పామోలిన్ 1 లీటర్, ఉల్లిగడ్డలు 2 కిలోలు, బంగాళా దుంపలు 2 కిలోలు చొప్పున గుర్తించిన 202 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మాట్లాడుతూ,



వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, తక్షణ సాయంగా వరద బాధిత కుటుంబాలకు అందిస్తున్నామని, పూర్తిస్థాయిలో వారు నష్టపోయిన వాటిని అంచనావేసి త్వరలో ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందని తెలిపారు. ప్రజలకు కష్టాలు వస్తే చూస్తూ ఉండే ప్రభుత్వం మాది కాదని, వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎప్పటికీ ముందు ఉంటుందని అన్నారు. వరద బాధితులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మోహన్ కుమార్, డిఎల్డివో లలితబాయి, డిటి మంజునాథ్, ఆర్ఐ సందీప్, సిఎస్డిటీలు ఇంతియాజ్, రామకృష్ణ, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677